Published from Ananthapuramu

RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

**అమరావతిలో 50 ఎకరాల భూమిని కేటాయించండి**

లోపలి పేజీలో



అనంతపురము ANANTHAPURAMU

| సంపుటి:02 | సంచిక:275 | మంగళవారం | జులై 01, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|
| Vol.No.02 | Issue No.275 | Tuesday | 01 July 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# పురపాలక కమిషనర్ కూడా కాసుల కోసం ..?

సిటీ ప్లానర్ గారు ఈ చిత్రాల మాటేమిటో... మురళీ గౌడ్ ముడుపులే ముఖ్యమా...! నేతాజీ మాటలు చేతల్లో నీతి లేదంటరా.. అంతా ప్లానింగ్ సెక్రటరీ సాయి మహిమలే చూడాల్సిందేనా ..? పెద్ది ప్రసాదం బాగా వంట బట్టినట్లేనా...

మేయర్ సిఫార్సు ఉంటే ఎన్ని మేడ లైన కట్టచ్చా... నగర ప్రథమ పౌరురాలే పొరపాట్లు చేస్తున్నారా... కార్పోరేటర్ ల అవినీతి కి అడ్డే లేదా... బ్రోకర్ భార్గవే బిల్డింగ్ ప్లాన్ లిస్తాడా... ఇప్పిస్తాడా... పశ్చిమనియోజకవర్గములో ఇంత పద్ధతి లేని అధికారులున్నారా... వీరంతా కార్పొరేషన్ ను కాపడుతు న్నారా...కాజేస్తున్నారా... కూటమి ప్రభుత్వం ఇలా అయితే కుదేలుకాక తప్పదుగా... ఎమ్మెల్యే సుజనాచౌదరి కూడా చూస్తూనే ఉంటారా... ఇన్ని అక్రమాలు చేస్తుంటే

ఆశాఖ అధికారులు అమ్మ్యామ్యా అంటున్నారా... ఈ అధికారుల కక్కుర్తి తో కార్పొరేషన్ కంపు కొట్టదా.. పురపాలక లో ఇన్ని పొరపాట్లు ఉంటే పట్టించుకోరా... లంచాల కోసం ఇంత నీచానికి దిగజారి పోతారా... బెజవాడ కార్పొరేషన్ ను కాపాడేవారే లేరా... ఈ అవినీతి అధికారులకు అండగా ...దండుగా ఉన్నదెవరూ...ఉండేదేవరు

(రామమోహన్ రెడ్డి)

లంచం...లంచం...లంచం ఇది ముమ్మాటికీ ఇచ్చి తీరాల్సిందే.అయితే రూటు మాత్రం మారింది. ఒక ప్పుడు కేవలం కొంతమంది అధికారుల వరకే పరిమి తం అయ్యి ప్లానింగ్ ఉన్నా లేకున్నా మేమున్నా మంటూ కార్పొరేషన్ అధికారులు, ఇటు కార్పో రేటర్లు కుమ్మక్కై నీకింత

మిగతా 2లో















## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ పోటీల్లో గెలిచిన వారికి బహుమతి

రాష్ట్రానికి చెందిన 15 మంది క్రీడాకారులకు లబ్ధి

మొత్తం రూ.91.75 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు

ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిధుల విడుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది.. జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసో హ మయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థా యిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమా రు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలి పారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయ కుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండ టానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచు తామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశా రు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తు న్నారని దుయ్యబట్టారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతా మన్న హామీ పై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపో యినా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు.

మిగతా 2లో

# అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. అమరావతిలో క్వాంటం వ్యాలీ




2026 జనవరి 1 నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్

క్వాంటం వ్యాలీకి అనుబంధంగా ఒక ఎకోసిస్టం ఏర్పాటు

డీప్ టెక్నాలజీ, ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు ఏపీలో విస్తృత అవకాశాలు

బహుళజాతి సంస్థలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

భవిష్యత్ టెక్నాలజీలను పాలనలో, ప్రజా జీవనంలో సమ్మిళితం చేయటమే నా లక్ష్యం

అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నేషనల్ వర్క్ షాప్‌లో క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్ ప్రదర్శన

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఈ క్వాంటం వ్యాలీ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీపై ఏర్పాటు చేసిన నేషనల్ వర్క్ షాప్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

మిగతా 2లో



## అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం



అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి

చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా.

మిగతా 2లో

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ బీజేపీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహాల్ ఎమ్మె ల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అందజేశారు.'బీజేపీ గెలవకూడదనుకునే వాళ్లు పార్టీలో ఎక్కువయ్యారు. అధ్యక్ష పదవి కి నామినేషన్ వేయడానికి వచ్చాను. నా మద్దతు దారులను బెదిరించారు'అని రాజా సింగ్ ఆరోపించారు. బాధాతప్త హృదయంతో తాను బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకుని తాను ఈ రాజీనామా చేస్తున్నట్లు లేఖలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు.

ప్రజాభూమి

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది..

మొదటిపేజీ తరువాయి

రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్ర దేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## ఏపీలో 50, తెలంగాణలో 34 పెరగనున్న అసెంబ్లీ స్థానాలు




దేశంలో పార్లమెంటు స్థానాలను పునర్విభజించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ స్థానాలను పెంచనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత అసెంబ్లీ స్థానాలను పెంచాలని అనుకున్నా, ఇంతకాలం ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ చేపట్టాలని నిర్ణయించడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి చెబుతున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియతో రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 84 అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా, అదనంగా 50 పెరుగుతాయని చెబుతున్నారు. దీంతో ఏపీ అసెంబ్లీ స్థానాల సంఖ్య 225కు చేరనుంది. అదేవిధంగా తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 స్థానాలు 153కి పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ రాష్ట్రంలో కొత్తగా 34 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. దేశంలో 2014 తర్వాత జనగణన జరగకపోవడంతో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల పునర్విభజన జరగలేదు. తాజాగా జనగణనకు కేంద్రం సై అనడంతో అసెంబ్లీ స్థానాల పునర్విభజన ప్రక్రియకు అవాంతరం తొలగిపోయినట్లు భావిస్తున్నారు. 2026లో జనగణన, కులగణన చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. దీంతో 2027లో డీలిమిటేషన్ చేపట్టి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచిన తర్వాతే 2029 ఎన్నికలకు వెళ్లాలనేది కేంద్ర ఆలోచనగా చెబుతున్నారు. వాస్తవానికి చాలా కాలంగా పార్లమెంటు స్థానాల పెంపు ప్రతిపాదన ఉంది. ప్రస్తుత జనాభా ఆధారంగా పార్లమెంటు స్థానాలను పెంచాలని కేంద్రానికి కొన్ని ప్రతిపాదనలు అందినట్టు చెబుతున్నారు. అయితే జనాభా ఆధారంగా పార్లమెంటు స్థానాలను పెంచితే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే వాదన తెరపైకి వచ్చింది. బిహార్, ఉత్తరప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు పెరుగుతాయని, ప్రాంతీయ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ ప్రతిపాదనను కేంద్రం ఖండిస్తూ వస్తోంది. ఇంతవరకు జనాభాపై కచ్చితమైన లెక్కలు లేకపోవడంతో పార్లమెంటు స్థానాల పునర్విభజన సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేస్తూ వస్తోంది. మరోవైపు జనాభాతో ముడిపెట్టకుండా ప్రతి రాష్ట్రంలో కనీసం 20 శాతం స్థానాలు పెంచాలని కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ గందరగోళ పరిస్థితుల నడుమ కేంద్రం జనగణన చేపట్టాలని నిర్ణయించడంతో ఊహాగానాలకు తెరపడింది. జనగణన లెక్కలు తేలిన తర్వాత జనాభాపై స్పష్టత వస్తుంది. ఆ తర్వాత అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచేందుకు ఎటువంటి అడ్డంకులు ఉండవని కేంద్రం భావిస్తోంది. మొత్తానికి పార్లమెంటు స్థానాలు పెంపు నిర్ణయంతో రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీల సంఖ్య పెరిగనుందని వార్తలు వస్తున్నాయి.

## పురపాలక కమిషనర్ కూడా కాసుల కోసం ..?

మొదటిపేజీ తరువాయి

నాకింత అని దోచుకుని దాచుకుని ఇదేమిటని ప్రశ్నించిన, ప్లాన్ వివరాలు అడిగినా కొంతమందికి నెలవారి ఫ్యాకేజీలు ఇస్తూ గిట్టని వారిపై పుకార్లు షికార్లు చేయిస్తూ ఉండేవారు. నాటి నుండి నేటి వరకు కూడా జర్నలిజం ముసుగువేసుకున్న యర్నలిస్టులను మరికొంత మందితో చీకటి ఒప్పందాలు పెట్టుకుని ప్లాన్ అనుమతి కొరకు అప్లికేషన్ రాగానే అడిగినంత ఇస్తే ఓకే లేదంటే చెట్టుపేరు చెప్పి కాయలమ్మిన చందాన వారి పేరు వీరు చెప్పి తమ కు కావల్సిన రాబడి వచ్చేలా చేసుకోవడం గత ప్రభుత్వ హయాం నుండి పరిపాటిగా మారిందనేది జగమెరిగిన సత్యం. కానీ నేడు లంచాలు మాములే కానీ రూటు మారింది.అవినీతి స్వభావం రూపం మార్చుకుని రూపాయిని చక్కగా రాబట్టుకుని అడ్డగోలు ప్లాన్ లిచ్చేస్తున్నారు. ఇదంతా ఎక్కడ అనుకుంటే పొరపాటే. రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ లో ఒకటి అయిన విజయవాడ పురపాలక సంఘం లో పట్టణ ప్లానింగ్ విభాగంలో ప్లాన్ ల మంజూరు పక్కాగా పక్కదోవ పడుతున్నాయని చెప్పడానికి ఏలాంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఒన్ టౌన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కు ఇచ్చిన అనుమతులను చూస్తే అట్లే అర్థమవుతుంది.

చలమరాజు వారి వీధి స్ట్రీట్ డోర్ నెంబర్ 11-32-34 ,చలువా బసవయ్య వీధి,వట్టూరి వారి వీధి,అలాగే 46 వడివిజన్ రాజీవ్ శర్మ నగర్,53వ డివిజన్ పాపయ్య నాయుడు వీధి,వన్ టౌన్ పులి పాటి వారి వీధి ఇలా సాధారణ పరిశీలన మాత్రమే వెలుగులోకి వచ్చినవి.వాటితో పాటు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 43 డివిజన్ ,45 డివిజన్, చిట్టినగర్ ఇలాప్రతి డివిజన్ లో సరైనా ప్లాన్ లేకుండా కార్పొరేషన్ నుంచి తీసుకోవాల్సిన అనుమతులు తీసుకోకుండా అనేక నిర్మాణాలూ చేపట్టిన ప్లానింగ్ సెక్రటరీ ,సచివాలయ సిబ్బంది, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు ,టిపిఓ లో ఇలా అందరూ కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆఖరికి సిటీ ప్లానర్ కు కూడా పర్యవేక్షణ లేకుండా చేస్తూ పురపాలక కమిషనర్ ను కూడా బధనాం చేసే విదంగా కింది స్థాయి అధికారులు చెలామణి అవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పోతే గత అవినీతి తిమింగలం జీతం కూడా లేకుండా పెన్ పవర్ కలిగి వందలాది అక్రమ నిర్మాణాలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చి అక్రమ సంపాదన కు బ్రోకర్ భార్గవ్ లాంటి గ్యాంగ్ తో తన అవినీతి గత సిటీ ప్లానర్ ప్రసాద్ తో కలిసి దోచుకున్న గంధం ప్రసాద్ ప్రధాన అనుచరుడు బ్రోకర్ భార్గవ్ దే కార్పొరేషన్ ప్లానింగ్ విభాగంలో హవ్వా కొనసాగుతుందని బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్న కట్టడి చేయలేని స్థితిలో కార్పొరేషన్ కమిషనర్, ప్లానింగ్ చీఫ్ సిటీ ప్లానర్ ఉన్నారంటూ పుకార్లు షికార్లు చేస్తుంటే కార్పొరేషన్ ప్రజలు ఈ అవినీతి కంపు కడిగే వారెవరో అన్న ఆలోచనలు చేస్తున్నారు ఇక ఆయా డివిజన్ పరిధిలో ప్రజలకు కార్పొరేషన్ నుంచి అందవలసిన సౌకర్యాలు కానీ ఇతర ప్రజాసమస్యలపై పరిష్కరించాల్సిన కార్పొరేటర్ లే అక్రమ కట్టడాల వెనుక అండగా ఉండి దండుకుంటున్న వైనం కనిపిస్తుంది. ఈ నేపధ్యంలో నగర ప్రధమ పౌరురాలు కూడా అక్రమ కట్టడాల విషయంలో చొరవ చూపినట్లు గతంలో ఆరోపణలు రాగా వారి ప్రభుత్వ హయాంలో మేయర్ సీటు ఆశించి నగరానికి చైతన్యం తీసుకు రావాలని అనుకుని బంగపడ్డ మహిళా కార్పొరేటర్ మధ్య భేదాభిప్రాయాలు వచ్చి ఆ తరువాత సర్దుబాటు చేసుకున్నారని అప్పట్లో చర్చ జరిగింది. అయితే ఇప్పుడు 46 డివిజన్ లో రాజీవ్ శర్మ నగర్ లో భారీ అక్రమ నిర్మాణం వెనుక మేయర్ అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇక్కడ ప్రధాన అంశమేమిటంటే భవానిపురం టిపిఓ గంధం ప్రసాద్ పదవి విరమణ చెందిన అతని అవినీతి ఆనవాళ్ళు పోయాయని అనుకుంటే అంతకంటే ఎక్కువ గానే మురళీ గౌడ్ అనే అధికారి అక్రమ నిర్మాణాల విషయంలో అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈయన పనిచేసిన తాడిగడపలో కూడా అక్రమ నిర్మాణాలకు అనేక అనుమతులు ఇచ్చినట్లు వాటిపై విజిలెన్స్ విచారణ కూడా జరుగుతున్నట్టు తెలిసింది.ఆయినా ఆ అధికారి పంథా ఏ మాత్రం మారలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ప్లానింగ్ సెక్రటరీ సాయి మహిమలు అనేకం ఉన్నట్లు నేతాజీ మాటల్లో ఉన్న నీతి అక్రమ నిర్మాణాల విషయంలో పాటించడం లేదని బ్రోకర్ భార్గవ్ ఏది చెబితే అదే చేస్తూ సంచులు నింపుకుని,నింపే ప్రయత్నం లో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాగితాల ప్రసాదం బాగా ఇస్తూ పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టే పెద్ది ఆయా ప్రాంత అధికారులకు పెద్ద స్థాయిలో ప్రసాదం పంపిణీ చేసి తన అక్రమ నిర్మాణాలను యథేచ్ఛగా నిర్మిస్తూ కార్పొరేషన్ కు గండి కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా వాటిని పట్టించుకునే నాధుడు కరువయ్యారు. గత చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విషయంలో బాగా ప్రసాదాలకు ప్రాధాన్యత ఇచ్చిన అనేక సంఘటనలు వెలుగులోకి రావడం తో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చర్యలతో ఆ ప్రసాదం బదిలీ అయ్యాడని అనుకుంటే ప్రస్తుత చీఫ్ సిటీ ప్లానర్ వారందరి అవినీతి ని మరిపించేలా ఉందనే బలమైన ఆరోపణలు వినపడుతున్నాయి ఇలా కింది స్థాయి నుంచి ఇన్ని రకాల అవినీతి జరుగుతున్నా కమిషనర్ పట్టించుకోకుండా ఉన్నారంటే ఆయన్ని కూడా ఈ అవినీతి కంపులో భాగస్వామ్యం చేస్తున్నారా అన్న అపవాదు ఐఏఎస్ అధికారులకు కూడా అంటగట్టే స్థాయికి పరిస్థితులు దాపురించాయని కార్పొరేషన్ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బెజవాడ కార్పొరేషన్ ఆవినీతి కంపు కడిగేవారెవరో అన్న ధర్మ సందేహం వ్యక్తం అవుతోంది.

## అమెరికాలో సిలికాన్ వ్యాలీ అమరావతిలో క్వాంటం వ్యాలీ

మొదటిపేజీ తరువాయి

విజయవాడలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో సీఎం మాట్లాడుతూ " నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలిసి ఐటీ విస్తరణపై చర్చించా. పీపీపీ విధానంలో హైటెక్ సిటీ కట్టాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ తర్వాత ఆ సంస్థ బెంగుళూరు, గురుగాంవ్‌లోనూ ఐటీ భవనాలు కట్టింది. భవిష్యత్ లో భారత్ అతిపెద్ద ఐటీ హబ్ గా మారుతుందని అప్పుడే చెప్పాను. ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాను. రాజధాని అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయి. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం. అమరావతికి రావాలని స్టార్టప్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు. 2026 జనవరికి అమరావతిలో క్వాంటం వ్యాలీ నేషనల్ క్వాంటం మిషన్‌ను కేంద్రం ప్రకటించిన వెంటనే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. "క్వాంటం వ్యాలీ పార్క్ కు అనుబంధంగా పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసి, వందకు పైగా యూజ్ కేసెస్ ను పరీక్షిస్తాం. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు. వివిధ ఉపకరణాల నుంచి రియల్-టైమ్ డేటా విశ్లేషణకు, వ్యవసాయంలో మట్టి తేమ వంటి అంశాలను పర్యవేక్షించడానికి క్వాంటం కంప్యూటింగ్ అవసరం. క్వాంటం టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ, ఏఐలు ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవం. ఈ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఎరో స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 నుంచి వందశాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తాం. డేటా లేక్‌పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. పౌరుల నివాసాలు జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ఫైల్స్, క్లౌడ్ డేటాలను పాలనలో వినియోగిస్తున్నాం. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా రియల్ టైమ్ డేటా వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం. వ్యవసాయ రంగంలో భూమిలో తేమ, ఎరువుల వినియోగం లాంటి అంశాలను కూడా క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లు కూడా వస్తే అవకాశాలు విస్తృతం అవుతాయి. ఫార్మా రంగంలోనూ, వ్యక్తుల ఔషధ వినియోగం వంటి వాటిపై కూడా పరిశోధనలు సాగించవచ్చు. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానంక్వాంటం రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటుచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర‌ను తయారుచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటీ కేంద్రంగా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయకమని గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారు నిర్వర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటం వ్యాలీ ద్వారా ఒక విజన్ లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబీఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది. నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌లను మంత్రి లోకేష్‌తో కలిసి సీఎం పరిశీలించారు.

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

మొదటిపేజీ తరువాయి

జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

## అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది. అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్యాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం.

ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం. సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## పేదల ఆత్మ బంధువు డాక్టర్ రామన్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




వైద్య రంగంలో ఎనలేని సేవలు అందించిన డాక్టర్ కెవి రామన్ పేదల ఆత్మబంధువుగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. గాజువాక సాయిరామ్ నగర్ లో సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత రామన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ చైర్మన్ జమునారాణి,డాక్టర్ కెవిఎస్ కళ్యాణ్ లు రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవలను వివరించారు. పేదలకు ఉచిత వైద్యాన్ని అంది%శీ%చి అందరి హృదయాల్లో నిలిచారని అన్నారు. ఆయన పేరిట అన్ని ప్రాంతాల్లో సామాజిక సేవలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మందులు అందజేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గౌస్,డాక్టర్ సంగీత లక్ష్మీ,మౌనిక,బాలు తదితరులు పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం

### పాల్గొన్న విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గాజువాక నియోజకవర్గం 74 వ వార్డ్ దయాల్ నగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా 26వ వార్షికోత్సవ పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త తిప్పల నితీష్ రెడ్డి ప్రణీత దంపతుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న లివిశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి లి మరియు కార్పొరేటర్ కేబుల్ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం....

### ఉపకరణాలు పంపిణీ చేసిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు....

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ 68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనందిస్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో ఆలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ.4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ.68 లక్షలు (రూ.68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్,అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ,అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నాలుగు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికులు, స్కూలు ఆయాల ధర్నా

### జనవరి నుండి వేతనాలు లేకపోతే ఎలా బ్రతకాలని ఆవేదన

### మెనూ ఛార్జి విద్యార్థికి 20 రూపాయలకు పెంచాలని డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లాలో మధ్యాహ్న భోజన పథక కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలని స్కూలు ఆయాలకు బకాయి పెట్టిన ఆరు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ,కాకినాడ రూరల్ ప్రాంతంలో మధ్యాహ్న భోజన కార్మికుల నుండి గుడి పేరుతో మరియు



స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పేరుతో ప్రతి నెల మామూళ్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పనిచేసే స్కూల్ ఆయాలకు జనవరి నుండి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని, ఇచ్చే ఆరు వేతనం నెలల తరబడి బకాయి పెడితే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న రోజుల్లో మెనూ ఛార్జీ ప్రతి విద్యార్థికి 20 రూపాయలు లేనిదే వండి పెట్టడం అసాధ్యంగా మారిందని, వంటగ్యాసను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు అధికమయ్యాయని, తక్షణం వీటిని ఉపసంహరించుకోకపోతే భారీ ఆందోళనలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ప్రభుత్వమే కార్మిక చట్టాలను అమలు చేయకపోతే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. తక్షణం మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు, స్కూలు ఆయాలకు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, వై సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, మిడ్డే మీల్ సంఘం జిల్లా కార్యదర్శి కరకు సుబ్బలక్ష్మి, కర్రీ మునికంత , లక్ష్మి, మంగ లక్ష్మి, దేవుడమ్మ, వెంకటలక్ష్మి, దుర్గమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓ కూటమి ప్రభుత్వ పాలకులారా....

**రమణయ్యపేట జే అన్నవరం మధ్య ఉన్న పది కిలోమీటర్ల రహదారిని 10 సంవత్సరాలైనా పూర్తిచేయా లేరా...**

**ఇంకా ఎంతమంది ఈ రహదారిపై మృత్యువాత పడాలి.....**

**రాష్ట్ర ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షుడు లోత రామారావు**

**మన్యం బిడ్డల ఆక్రందన.. కూటమి నాయకులు లేరా...**






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఓ కూటమి ప్రభుత్వ పాలకుల్లారా, మా రోడ్ లో ఇంకా ఎంత మంది ప్రాణా ప్రమాదాలకు గురి అవ్వాలంటూ రమణయ్యపేట నుండి గొంటువానిపాలెం మీదుగా . జే అన్నవరం గ్రామా మధ్యలో 10. సంవత్సరాల, నుండి గోతులతో చెడిపోయిన గుంతలు పడి శిధిలావస్థకు చేరుకున్న ఈ ఆర్ అండ్ బి రహదారి కోసం సిపిఐ(ఎంఎల్) ఆదివాసి గిరిజన సంఘాలు రాష్ట్ర నాయకత్వం కాకినాడ జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాల కలపి ఏలేశ్వరం మండలం మన్యం సరిహద్దు రోడ్డుపైధర్నా సోమవారం నిర్వహించారు

ఏలేశ్వరం అడ్డతీగల రాజవొమ్మంగి కొయ్యూరు వై. రామవరం మండలాలకి చెందిన 700 గ్రామాలకి ఇదే ప్రధాన రహదారి అన్నారు. రమణయ్యపేట నుండి గొంటువానిపాలెం మీదుగా జే. అన్నవరం వరకు 10 కిలోమీటర్లపరిధిలో మన్యం మెయిన్ రోడ్డు గత తెలుగుదేశం ప్రభుత్వం నుండి వైయస్సార్ ప్రభుత్వం పాలన పోయి మళ్లీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చినా సంవత్సరం కాలం గడచిన పట్టించుకోని పాలక కూటమి ప్రభుత్వం కాకినాడ అల్లూరి సీతారామరాజు జిల్లాల ప్రధాన మెయిన్ ప్రధాన ఆర్ అండ్ బి రహదారి గా ఉంది. ఈ రోడ్డులో ఒక ఎమ్మెల్సీ అధికార పార్టీ ఎస్టిసెల్ రాష్ట్ర నాయకులు ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రయాణించే, ప్రధానమైన రోడ్డు, కనీసం వీరు అందరికీ. ఈ రోడ్డు కనిపిస్తున్నాయా. కనిపిస్తే,ఎందుకు,ఈ రోడ్డును,పట్టించుకోవడం లేదు, గత. ఒకనెల క్రితం ఈ రోడ్డు వేస్తారా గోడ కట్టమంటారా అని, సీపీఐఎంఎల్ నాయకత్వంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి. మంత్రి నారా లోకేష్ కి వారి కార్యాలయాలకు వెళ్లి లెటర్ పూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు . వారి ఆఫీసుల నుండి రోడ్డు వేస్తున్నారట కదా అని ఫోన్ చేయడం అడగడం జరుగుతుంది కానీ ఇచ్చట రోడ్డు మాత్రం నిర్మాణం చేపట్టలేదు. 30 రోజులలో రోడ్డు వేయకపోతే, 2025 జూన్ ఒకటవ తేదీన తాము ఈ ఆర్ అండ్ బి రహదారికి మధ్య గోడ కడతామని అల్టి మెట్టం పిలుపు నివ్వడం జరిగిందన్నారు. కానీ జరిగిన పరిస్థితి. మా పార్టీ నాయకుడు కోసిరెడ్డి గణేశ్వరరావు

అనారోగ్య కారణంగా హాస్పిటల్లో ఉండడంతో వాయిదా పడింది అయినా ఆదేశాల మేరకు సోమవారం ఈ కార్యక్రమం సిపిఎంఎల్ ఆదివాసి గిరిజన సంఘం సిపిఎం ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో ధర్నా రూపంలో రోడ్డు పై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం కూటమి నాయకులు, రోడ్డు మంజూరైనట్టు, తప్పుడు మీడియా ప్రకటన, చేయడం జరిగింది, ప్రకటన నమ్మి గోడ కట్టడం. విరమించుకోవడం జరిగింది కానీ రోడ్డు మాత్రం నెలలు గడుస్తున్న రోడ్డు వేయలేదు ఒక జెసిపి తీసుకువచ్చి, గోతులను పూడీసినట్టుగా, చూపించి, ప్రజలను నమ్మిస్తున్నారు. ఈ రోడ్డు చెడిపోవడానికి ప్రధాన కారణం నల్ల కంకర స్టోన్ కషర్లు క్వారీలకు సంబంధించి రా మెటీరియల్ తో నడిచే వందలాది లారీలు ఓవర్ లోడులు వెళ్లడంతో రోడ్డు మొత్తం చెడిపోయి బూడిద మయం అయిందని ఆరోపించారు. ఆర్ అండ్ బి రహదారిపై ఎగసిపడుతున్న పొల్యూషన్ తో ప్రజలకు టీబి క్యాన్సర్ వంటి రోగాలుతో వచ్చి బాధపడుతున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఒక బస్సు గోతిలోకి దిగబడి ప్రయాణికులు ప్రమాదం కు గురయ్యారు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్తూ ఉన్నారు మీ పథకాలు ఈ రోడ్డులో ప్రజలకి బాగా కనిపిస్తున్నాయి గ్రామీణ ప్రాంతాలలో మేము రోడ్లు వేస్తున్నామని గొప్పలు చెప్తున్నారు మెయిన్ రోడ్డు మన్యం గిరిజనులకు కావలసిన రోడ్డు వేయడంలో మీరు ఎందుకు 10 సంవత్సరాల నుండి వెనకంచి వేస్తున్నారు మీ లోపాలు సర్దిద్దుకోకపోతే ప్రజలు సహించరని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ ఈ రోడ్డుకి మోక్షం జరుగుతుందని ఆశించాము కానీ మా ఆశ నిరాశగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .గత వైయస్సార్ ప్రభుత్వంలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఈ రోడ్డు వెయ్యలేదని ప్రజలు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కి తగిన గుణపాఠం ఓట్ల రూపంలో గద్దిదించారని విమర్శించారు. ఆ పార్టీకి తీసు పోకుండా, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది వ్యాఖ్యానించారు.

ఈ రోడ్డు వచ్చే జూలై మాసంతరానికి అనగా 31 రోజులలో నిర్మాణం చేపట్టకపోతే మేము

రోడ్డుకి అడ్డంగా గోడ కట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రోడ్డుపై పరువురి నిర్ణయం తీసుకుని తొందర లోనే రోడ్డుమీద బాయ్ కట్ చేసి అడ్డుగా కూర్చుని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ, ఎంఎల్. రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి పిలుపు మేరకు కోసిరెడ్డి గణేశ్వర రావు సిపిఎం ఆదివాసీ సంఘాల జాయింట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి పీఐ(ఎంఎల్ )వినోద్ మిశ్రా అనుబంధ రాష్ట్ర ఆదివాసి గిరిజనసంఘం అధ్యక్షులు రెడ్డి ఆనంద్ పాల్ అనుబంధ ఎస లోత రామారావు మరియు ఆదివాసి గిరిజన సంఘం ఎస్సి మహిళ గండేటి నాగమణి గిరిజన సంఘం నాయకులు సోమల కుశల నాగులపల్లి అర్జునుడు గుమ్మడి పాదాలమ్మ గోనపు సాయి కందుల క్రాంతి కుమార్ కార్యకర్తలు . వల్లి కొండలరావు. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ఏలేశ్వరం పిలుపు మేరకు. అల్లూరి సీతారామరాజు మన్యం సరిహద్దు సి పి ఎం అనుబంధ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు తదితర నాయకులు పాల్గొని ధర్నా నిర్వహించారు.

## కుటమి ప్రభుత్వఏడాది సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారంపై అవగాహన సదస్సు

### ఇప్పటివరకు చేసినవి, చేయవలసినవి, ప్రజలకు కావలసినవి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయండి

ప్రజా భూమి జగ్గంపేట






స్థానిక గోకవరం రోడ్డులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలతో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జూలై రెండవ తేదీ నుండి 30వ తేదీ వరకు నెల రోజులపాటు ఇంటింటికి వెళ్లి సంవత్సరంలో ప్రజలకు చేసిన కార్యక్రమాలు, చేయవలసిన కార్యక్రమాలు, ప్రజలకు కావలసిన కార్యక్రమాలు ప్రచారం నిర్వహించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, సంస్థ గత ఎన్నికల అబ్జర్వర్లు గొర్ల సునీత, తంగేళ్ల హరి కిషోర్ (బాబు) హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జులై రెండవ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం 4000 రూపాయలు ఏకకాలంలో పెంచి అందించారని, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించి పేదవారికి ఐదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టారని, గృహిణులకు ఉచిత మూడు సిలిండర్ల పథకాన్ని అందించారని బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల అందించారని, అదేవిధంగా మత్స్యకార భరోసా అందించారని ఆగస్టు 15వ తేదీ నుండి మహిళల ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారని, జులై నెలలో కేంద్ర ప్రభుత్వ సాయంతో కలిపి అన్నదాత సుఖీభవ అందిస్తామని సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేస్తామని ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా ప్రజల అవసరాలను కూడా తెలుసుకుని ప్రభుత్వానికి తెలియజేసే బాధ్యత కూడా మనమే తీసుకోవాలని అన్నారు. నెల రోజులు పాటు ప్రభుత్వం అందించే కరపత్రం, నియోజవర్గంలో మనం అందించే కరపత్రం పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, మారిశెట్టి భద్రం, పో తుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 1 న సీఎం పర్యటన నేపథ్యం లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో సభాస్థలిని స్వయంగా పరిశీలించి ప్రజాప్రతినిధులకు , అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు / రాజమహేంద్రవరం





వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచన..జూలై 1 వ తేదీన కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆర్డీవో కార్తీధాత్మసభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ . చినరాముడు, రాజమండ్రి ఆర్డీవో ఆర్ . కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్. మురళీకృష్ణ , డీఎస్పీ జి.దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన భద్రతా ఏర్పాట్లు,హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

## ఆహా ఏమి రుచి పాఠశాల మధ్యాహ్న భోజనం పై కలెక్టర్ ప్రశంస

### విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేసిన కలెక్టర్, జేసి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తాళ్లపూడి మండలం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సోమవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని ప్రశంసించారు. "ప్రతిరోజు ఇలాగే ఉంటుందా" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్ పి ప్రశాంతి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తమ పాఠశాలకు రావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు , మిడ్ డే మిల్ సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేయడం జరిగింది. అంతే ఉత్సాహంతో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో ఆర్ధిక భరోసా

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**33 మందికి రూ.20.51 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ మహేష్ కుమార్.**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 33 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20.51 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శాంతినగర్ లోని క్యాంప్ కార్యాలయంలో ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచిన ఏడాది కాలంలో రూ.3.50 కోట్లు తమ కార్యాలయం ద్వారా బాధితులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ద్వారా సేవలు పొందవచ్చని ఎంపీ పేర్కొన్నారు. అత్యవసర సమయంలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు.

# వృద్ధులకు ఆహారాన్ని పంచిన ఎస్ ఆర్ కే చారిటీ

ప్రజా భూమి,వేలేరుపాడు,




ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండేషన్ వారు పెద్ద బుర్రతోగు గ్రామంలోని వృద్ధులకు ప్రముఖ నాయకులు ఎం.డి మునీర్ చేతుల మీదగా బిర్యానీలు పంచిపెట్టడం జరిగినది.మానవసేవే మాధవసేవ అనే నినాదంతో, కుటుంబ సభ్యులు అర్జా సుమన్ , రమ్య దంపతుల కుమారుడు కబాలి పుట్టినరోజు సందర్భంగా ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండర్ దాసరి శివరామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం డి మునీర్, ఫౌండర్ దాసరి శివరామకృష్ణ లిఖిత, అర్జా సుమన్ రమ్య,కుకునూరు సత్యనారాయణ, డానియల్ పాల్గొన్నారు

# ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిలుపుదల చేయండి

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి లో ఏపీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ని ప్రవవేటీకరణ చెయ్యాలన్న ఆలోచనలను వెంటనే విరమించు కోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ని కలిసి దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదే విగంగా ఏలూరు జిల్లాలో కోకో రైతులు యొక్క ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు అప్పన ప్రసాద్, తేరా ఆనంద్, ముంగర సంజీవ్ కుమార్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలపై ఏఈ తో చర్చించిన ఎంపీపీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలో ప్రతిరోజు విద్యుత్ ట్రిప్ అయి కరెంటు పోతున్న విషయాన్ని ఎంపీపీ కారం లక్ష్మీ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకురావడంతో, వెంటనే స్పందించిన ఎంపీపీ మరియు సిపిఎం పార్టీ మండల నాయకత్వం సోమవారం విద్యుత్ ఏఈ (కూనవరం సబ్ స్టేషన్) వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయం కు పిలిపించి ప్రతిరోజు ఏ కారణం వలన మండలంలో కరెంటు లేకుండా పోతుందని,కరెంట్ లేకుండా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎందుకు ఈ సమస్య వస్తుందని చర్చించారు. దీనికి స్పందించిన ఏఈ మాట్లాడుతూ వి.ఆర్. పురం మండలానికి ఉన్నటువంటి ఫీడర్ ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా కాలిపోవడం వలన ఎక్కువ లోడ్ పడి పదే పదే ట్రిప్ అవుతుందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని కొత్త ట్రాన్స్ఫారం మంజూరి కొరకు ఎస్టిమేట్స్ వేసి పంపామని ఒక వారం రోజులు టైం పడుతుందని, అప్పటివరకు కరెంటు ఇబ్బందులు తప్పవని తెలిపారు. అదేవిధంగా శ్రీరామగిరి చెరువు వద్ద స్థంబాలు పైకి మార్చాలని, అడవివెంకన్నగూడెం గ్రామం వాగు లో ఉన్న స్థంబాలు హైట్ పెంచాలని ఏఈ కి తెలపగా వెంటనే చేపిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్, పోడియం శ్రీరామమూర్తి, కారం.సుందరయ్య, గుండుపూడి.లక్ష్మణరావు, కమ్మసిచు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మాస్టర్ ఎం. రమణారెడ్డికి ఘన సత్కారం

ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం జిల్లా కూడేరు మండలం జల్లిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో సోషల్ మాస్టర్ గా పనిచేసే ఎం. రమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ కవిత అధ్యక్షతన జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, భారతీ దంపతులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పూలమాలలు, పట్టు వస్త్రాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి హైస్కూల్లో పనిచేసి పదవి విరమణ పొందిన రామకృష్ణ, వెంకటేశ్వర బాబు, రమణారెడ్డి సోదరులైన రిటైర్డ్ లెక్చరర్ రామ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎం .రమణారెడ్డి ఉపాధ్యాయునిగా, సైనికుడిగా దేశానికి చేసిన సేవలు వేలకట్ట లేనివిని అభిప్రాపడ్డారు. కొత్తచెరువు గ్రామానికి చెందిన ఏం రమణారెడ్డి 1982లో ఆర్మీలో చేరి 18 ఏళ్ల పాటు దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆర్మీ నుంచి బయటకు వచ్చిన తర్వాత 2002లో బిఈడి చేసి 2003లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఇప్పటివరకు సేవలందించారని, పదవీ విరమణ తర్వాత కుటుంబం సభ్యులతో సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ తమ వంతు సమాజ సేవ చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. రిటైర్డ్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన రామిరెడ్డి మాట్లాడుతూ నాకంటే చిన్న సోదరుడైన రమణారెడ్డి ఇంటర్లోనే ఆర్మీలో చేరి మా చదువుల కోసం ఎంతో ఆదుకున్నాడని, మా తల్లిదండ్రులను తమ పిల్లలకు కంటే ఎక్కువగా చూసుకున్నారని కొనియాడారు.



# రైతులను నిట్ట నిలువునా ముంచుతున్న ప్రభుత్వం!

**నేటి వరకు ధాన్యం డబ్బులు రైతులకు జమ చేయకపోవడం!**

**అప్పులు ఊపులో కూరుకుపోయి ఆత్మహత్యలు వైపు చూస్తున్న రైతన్న!**

**మెట్ట రైతులు వెంటాడుతున్న వర్షాలు!**

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట







మెట్ట ప్రాంతపు రైతులు ఎప్పటికప్పుడు దగా పడుతూనే ఉన్నారు. ఆ భూమి తల్లిని నమ్ముకుని సేద్యం చేస్తూనే ఉన్నారు. కుటుంబాన్ని లాక్కొస్తూ అప్పుల పాలవుతున్నారు. వీటికి వేటికి తీసిపోని విధంగా సన్న చిన్న కారు రైతులు దగా పడుతూనే ఉన్నారు. అటు వ్యాపారస్తులు, ఇటు ప్రభుత్వం కూడా దగా చేస్తూనే ఉంది. ప్రైవేటు వ్యాపారస్తులు మోసం చేస్తున్నారని, ఆర్థిక నష్టాలను సవించవలసి వస్తుందని, ప్రభుత్వం ఉద్యోగస్తులతో ఊదరుగొట్టి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు నేటి వరకు కూడా జమకాక, ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. ఒక పక్కన కాలం నెత్తి మీదకు వచ్చింది, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టాలి, మరో పక్కన ఈఎంఐలు కట్టాలి, ఇవన్నీ ఒకేసారి నెత్తి మీదకు రావడంతో, అప్పులు పుట్టక, ధాన్యం డబ్బులు చేతికి రాక, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. కామవరపుకోట మండలంలోని ఆర్.బి.కెల ద్వారా ధాన్యం అమ్మిన చేతికి రాకపోవడంతో ముక్కు చెవులు కోసిన ముందు మొగుడు రైట్ అని ప్రైవేటు వ్యక్తులకు వేస్తే ఆ రోజునే డబ్బులు వచ్చేవి వాపోతున్నారు. ఆర్బీకెలు నమ్మి, వ్యవసాయ అధికారులు నమ్మి, మండల తాసిల్దారులను నమ్మి ధాన్యం అమ్మితే ఇప్పటివరకు ఒక పైసా రాలేదని వాపోతున్నారు. ఆర్.బి.కెలు చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం శూన్యాన్ని వాపోతున్నారు. చూస్తాం చేస్తాం మీ ఆధార్ కార్డులు పెట్టండి. కాళ్లు అడిగేలాగా తిరిగిన ఫలితం లేకపోతుందని వాపోతున్నారు. ఒక పక్కన ప్రభుత్వం పూర్తిగా చెల్లించేయమని ప్రకటన గుర్తిస్తుంది. మాకు రావలసిన లక్షల రూపాయలు ఎటు తరలించారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎం ఐ ఏ లు అధిక వడ్డీలు వసూలు, చక్ర వడ్డీలు విధిస్తున్నారు. పిల్లలకు ఫీజు కట్టలేక, పాఠశాలలో చేర్పించలేక, మెట్ట రైతాంగం సతమతమ వుతున్నారు. ప్రభుత్వాలు మారిన రైతుల తల రాత మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు వస్తున్న, నారుమడులు ఎప్పటికీ పాసి తెగులు మాను తెగులుతో మళ్ళా దీన్ని పోసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోరు జట్టు పైన రోగలు పోటీల రైతుల పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మెట్ట ప్రాంతంలో వాణిజ్య పంటలపై దృష్టి పెట్టారు. రాను రాను ధాన్యం పండించే రైతుల సంఖ్య గణనీయంగా పడిపోయే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ప్రభుత్వం పరవంగా రైతులకు చెల్లించవలసిన బకాయిలను వడ్డీతో ఆ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు 48 గంటలు లలో డబ్బులు జమ చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం మాటలు కూడా నీటిమూట్టల్లాగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను వ్యాపారస్తులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రభుత్వం కూడా మోసం చేస్తూ ఉంటే ఏమి చేసుకోవాలో అర్థం కాక రైతన్నకు ఆత్మహత్య మార్గంగా ఉంది. ఏది ఏమైనా మెట్ట రైతును ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఉపక్రమిస్తుందని ఆశిద్దాం.

# పామాయిల్, పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ..**

**రైతులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

ప్రజాభూమి ఏలూరు,ప్రతినిధి



పామాయిల్, పొగాకు సాగు చేస్తున్న రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పామాయిల్, పొగాకు రైతులతో సోమవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయవద్దని, అలాగే పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. పొగాకు రైతులు మాట్లాడుతూ ఎన్ఎల్ఎస్ లో పండించే వర్జీనియా పొగాకునకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉందని, ఈ పంటపై లక్షలాది మంది రైతులు, కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో ఇటీవల జరిగిన పాలకవర్గం సమావేశంలో 49.70 ఎన్ఎల్ఎస్ ప్రాంతానికి 48.6 ఎంకేజీఎస్ పండించుటకు అనుమతించినట్లు తెలిసిందని, తద్వారా బ్యారెన్ ఒకటికి 35 క్వింటాళ్ల మాత్రమే వస్తుందని రైతులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎకరాలు తగ్గిస్తే ఉడికింపు ఖర్చు, ముఠా, కూలీలు తదితర ఖర్చు పెరిగిపోతుందని, బ్యాంకు రుణాల చెల్లింపులు కూడా కష్టమవుతుందని, లైసెన్స్ పై పండే అదనపు పంటకు పెనాల్టీలు, లేదా లైసెన్స్ లు తీసుకోవడం ద్వారా తమకు అదనపు ఖర్చు అవుతుందని రైతుల వివరించారు. ఇప్పటికే రైతాంగం 2025 - 2026 పంటకాలానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకున్నందున రైతాంగం కోటా పెంచవలసిందిగా ఎంపీకి విన్నవించారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న ఎన్ఎల్ఎస్ ప్రాంతానికి 58.25 మిలియన్ కేజీలు కోటా ఇప్పించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు. సమస్యలు సావధానంగా విన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. పామాయిల్, పొగాకు రైతుల సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి వివరిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు రైతుల సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# రాజ్యాంగంపై బిజెపి,అర్.ఎస్.ఎస్. దాడి.. బూటకపు హామీలతో మోసం చేస్తున్న పాలకులు

**.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య....**

ప్రజా భూమి, జీలుగుమిల్లి




కేంద్రంలో బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం పై దాడి చేస్తున్నాయని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సిపిఐ జీలుగుమిల్లి మండల సమితి 11వ మహాసభ స్వర్ణవారిగూడెంలో కొప్పుల నాగరాజు,కుంట ముక్కల సతీష్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రధాని మోడీ గత సంవత్సర కాలంలో ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని ఓ పద్ధతి ప్రకారం ప్రతీకార దాడులు చేస్తున్నారని విమర్శించారు. దేశాన్ని మత, కులాధిపత్యం, కార్పొరేట్ రాజ్యం వైపు నెట్టే అతి ప్రమాదకరమైన కుట్రలో భాగమే ఈ దాడులు అని ఆరోపించారు. బిజెపి చర్యలను గొంతెత్తి నిలదీసిన వారిని అర్బన్ నక్సలైట్లు పేరిట నిర్బంధానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధంగా పోలీసు, మిలటరీ, వ్యవస్థలను ఉపయోగించి తన దేశ పౌరులపై ఆపరేషన్ కగార్, పేరుతో ఎన్కౌంటర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేస్తుందని మండిపడ్డారు.స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని నాడు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన పిలుపు ఏమైందని ప్రశ్నించారు. షిరిడి సాయి, ఇండోసోల్ కంపెనీలపై ప్రతిపక్షంలో ఉండగా టిడిపి నేతలు తీవ్రంగా ధ్వజమెత్తిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగకుండా ప్రజల క్షేమం కోరుకుంటే వెంటనే స్మార్ట్ మీటర్లను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలను వంచించి మోసం చేయడం సరికాదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీలుగుమిల్లి మండలంలో సిపిఐ,ప్రజాసంఘాల నిర్మాణం చేసుకోవాలని, రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కు లను కాపాడడం కోసం సిపిఐ 100 సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను ఉద్యమాలను గుర్తు చేశారు. జూలై 5,6,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే లో చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, బాడిశ రాము, జంగారెడ్డిగూడెం, కుక్కు నూరు, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండల కార్యదర్శులు జెవి రమణరాజు, కోన్నే లక్ష్మయ్య, తాడిగడప ఆంజనేయరాజు,చోడెం దుర్గ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, రామ వరం సర్పంచ్ పిట్టా ప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య,కూరాకుల బాబురావు, నాయకులు కారం బోజ్జి, శ్రీనివాసరావు, కారం కూమారి ,పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారం అర్ధవంతంగా ఉండాలి..

**అర్జీలను నిర్ణీత కాలంలో పరిష్కరించాలి..302 అర్జీలు రాక..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి..



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో(పిజిఆర్ఎస్) లో అందిన అర్జీల పరిష్కారం నాణ్యతతో అర్థవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొని ప్రజల నుంచి 302 అర్జీలను స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, ఏస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి ఉన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పిజిఆర్ఎస్ లో అర్జీదారులను నుండి స్వీకరించిన ప్రతి అర్జీ పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బాధ్యతతో పనిచేయాల న్నారు. అందిన అర్జీల పరిష్కారతీరు నాణ్యతతో ఉండాలని, రీఓపెనింగ్ అయ్యేందుకు ఆస్కారం లేకుండా ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలు అర్థవంతంగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. .కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# విఆర్ పురం, కూనవరం మండలాల్లో పీవో వరద సమీక్ష సమావేశాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గోదావరి, శబరి వరదలు 2025 సంవత్సరానికి గాను వరద సమీక్ష సమావేశాలు విఆర్ పురం, కూనవరం మండలాల్లో నేడు మంగళవారం నిర్వహించ నున్నట్లు సోమవారం చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా విఆర్ పురం మండల కేంద్రం నందు ఉదయం 10 గంటలకు, కూనవరం మండల కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు పేర్కొన్నారు. కావున విఆర్ పురం మరియు కూనవరం మండల ప్రజా ప్రతినిధులు, ముంపు మండలాల సర్పంచులు, గ్రామ పెద్దలు, ఎన్జీఓస్ మరియు మీడియా మిత్రులు వారి యొక్క మండల కేంద్రాల్లో గోదావరి వరద సమీక్ష సమావేశాలకు హాజరు కావాలని కోరారు.

## కొత్త కందరాడ గ్రామంలో గీతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జయంతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కొత్త కందరాడ గ్రామంలో గీతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు జయంతి కంటి ఆసుపత్రి వారి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతమ్ స్కూల్ డైరెక్టర్ బండి శ్రీనివాసరావు, చిత్రాడ సర్పంచ్ కొత్తలూరి సునీత విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం నందు తలనొప్పి, చత్వారము, కంటి మసకలు మొదలగు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన కళ్ళజోళ్ళు మరియు కంటి శుక్లాలు ఉన్నవారికి అతి తక్కువ ఖర్చుతో కుట్లు లేకుండా జయంతి కంటి ఆసుపత్రి, కాకినాడ నందు ఆపరేషన్లు నిర్వహించబడునని,అలాగే అవసరమయిన వారికి కంటిలో చుక్కల మందు ఉచితముగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ బండి జ్యోతి కుమారి, జయంతి కంటి ఆసుపత్రి, డాక్టర్స్ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు గ్రామ పెద్దలు స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పట్టణంలో శానిటేషన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ కందవల్లి లోవరాజు.పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పాడా పి.డి.చైత్ర వర్షినికి బహుజన సమాజ్ పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ కందవల్లి లోవరాజు పిఠాపురం పట్టణం 30 వార్డులకు సంబంధించి శానిటేషన్ చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నది. ఈ పరిస్థితిని బట్టి చూస్తే మున్సిపల్ సిబ్బంది ఉన్నారా, లేరా అనేది మాకు అగమ్య గోచరంగా వుంది.ఎందుకనగా ప్రతి వార్డు కూడా పారిశుద్ధ్యం లోపించి అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు, అలాగునే 24వ వార్డులో గల కత్తులగూడెం, ఎస్సి కాలని, సకలయ్య చెరువు, కొండప్ప వీధి, విద్యుత్ నగర్, షిప్టికరణాల వీధి, దీని మీదుగా 4,5 వార్డులు మురుగు నీరు, దీని మీదుగా వెళుతుంది.సుమారు 40 ఏళ్ళు పైబడినా గాని మున్సిపాలిటికి సంబంధించి స్థిరమైన కాలువ నిర్మించలేదు.ప్రజల దగ్గర కుళాయి పన్నులు, ఇంటి పన్నులు వసూలు చేసుకొంటున్నారు.కానీ ప్రజలకు మాత్రం శాశ్వత పరిష్కారం చూపించడం లేదు.దీని మీద పూర్తి దృష్టి పెట్టి దాని పరిష్కారం యుద్ధప్రాతిపదికన చేయాలని బహుజన సమాజ్ పార్టీ తెలియజేయుచున్నది.ఎందుకనగా వచ్చేది వర్షాకాలం, దీని మీద తగు చర్యలు తొందరగా తీసుకోకపోతే ప్రజలు అనారోగ్యం పాలవుతారని బహుజన సమాజ్ పార్టీ ద్వారా తెలియజేస్తూన్నాము అని అన్నారు.

## వెలంపేటలో సిగ్నల్ టవర్ ఏర్పాటు రేడియేషన్ వలన ప్రజలు అనారోగ్యం పాలు
### టవర్ తొలగించాలని శాంతియుతంగా నిరసన

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం బిసి హాస్టల్ వెలంపేట డోర్ నెం 11-3-48/ఏ నందు గల ఎయిటెల్ టవరు చుట్టు ప్రక్కల వారి అనుమతిలేకుండా శెలవల్లో రాత్రి వేల నిర్మించి ఉన్నారు.టవర్ రేడియోషన్ వల్లన పరిసర ప్రాంత నివాసులు, విద్యార్థులు, అనరోగ్య పరిస్థితులను ఎదుర్కొనే దుస్థితి కలదు.సదరు విషయం సంబంధిత అధికారులకు విన్నపించినా ఫలితం లేదు అని అందు వల్లన ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, బొంగరాల రవిచంద్రన్ ఫౌండర్ అండ్ చైర్మన్ బి.ఆర్.సి చారిటబుల్ ట్రస్టు అండ్ హ్యుమన్ రైట్స్ వారి ఆధ్వర్యంలో శాంతియుతంగా వెలంపేట, డోర్ నెం 11-3-48/ఏ ఎదురుగా ధర్నా నిర్వహించాము.ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ చైర్మన్ బి.ఆర్.సి చారిటబుల్ ట్రస్టు అండ్ హ్యుమన్ రైట్స్ బొంగరాల రవిచంద్రన్ మాట్లాడుతూ జననివాసాల మధ్య ఇటువంటి రేడియేషన్ సిగ్నల్ టవర్ ఏర్పాటు చేయడంతో ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ఎవరు దిక్కని ఎప్పటికైనా అధికారులు స్పందించి మా ఆవేదన అర్థం చేసుకుని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్నా మాట్లాడుతూ ఇటువంటి సిగ్నల్ టవర్స్ పిల్లల చదువుకునే స్కూల్ దగ్గర ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని దీని వలన పిల్లలు అనారోగ్యం బారిన పడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.సి.చారిటబుల్ ట్రస్టు అండ్ హ్యుమన్ రైట్స్ ఉమర్ అలీషా ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ సిబ్బంది,వెలంపేట ప్రజలు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్
### గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు

ప్రజా భూమి జగ్గంపేట



పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ లక్ష్యమని గోకవరం మండల క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తలపెట్టినటువంటి అన్నా క్యాంటీన్ కొనసాగింపులో భాగంగా సోమవారం జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ నిర్వహించడం జరిగిందన్నారు. యువ నాయకులు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో దిగ్విజయంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల ఆకలి తీర్చడం కోసం చేపట్టిన అన్న క్యాంటీన్ ను గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం సారధ్యంలో రాష్ట్రంలో మరల అన్న క్యాంటీన్ కొనసాగించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేట మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు , నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మండిగగంగాధర్, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, దాపర్తి సీతారామయ్య, బోలగుండ రాజారెడ్డి, పాండ్రంగి రాంబాబు, మారిశెట్టి గంగ, మారిశెట్టి రాధా, దేగల సత్యనారాయణ , కాజా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తెలుగుదేశం పార్టీ ఫోర్ లీడర్ నగేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలో పట్నంలో శ్రీ సూర్య రాయ విద్య గ్రంధాలయాలు అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ ఫోర్ లీడర్ మరియు పదో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరం నగేష్ పుట్టినరోజువేడుకల్లో అంగరంగ వైభవంగా జరిగాయి.పిఠాపురం నియోజకవర్గ ఆర్యవైశ్య సభ్యులందరూ కేశవరపు కృష్ణ మరియు మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కొండేపూడి శంకర్రావు కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కౌన్సిలర్లు నల్ల శ్రీను వరద సత్తిబాబు నాలం స్వామి గుప్తా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీలో అడుగు పెట్టిన తనకుఅందరి రుణం తీసుకోవాల్సిన అవశ్యకత ఉంది

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా
### ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు






ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు .ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికల సంబంధించి, పలువురు నేతలు వారి అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం జరిగింది. టీ డి పి పార్టీ మండల కమిటీలు గాని, ఎన్నికల నిర్వహణ కమిటీలు,కమిటీలు నియామకం అయినా నియోజవర్గం టిడిపి శ్రేణులు అంతా నాయకురాలు అయిన సత్యప్రభ నిర్ణయాన్నీ ఏకగ్రీవంగా అంగీకరించడం జరుగుతుందని తెలిపారు. మరికొందరు టీడీపీ నేతలు నాయకురాలి నిర్ణయం నకు మద్దతు ప్రకటిందమే కాకుండా వారి పనితీరుకి అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్తిపాడు నియోజవర్గ పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా కి చెందిన నేతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నియోజకవర్గ టిడిపి శ్రేణులు అంతా ఏకగ్రీవంగా నాయకురాలి నిర్ణయంనకు మద్దతు ప్రకటించడం అభినందనీయం తెలిపారు.

ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన లో తొలి అడుగు పేరిట ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు అందులో భాగంగా కూటమి పాలనలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం, చేసిన ప్రతి మంచిపని, అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకం, ప్రజలకు తెలియజేయాలని వారు రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు , ఎంపీలకు మరియు ఇతర నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అన్నారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు, భవిష్యత్తు ప్రణాళిక, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, రాష్ట్ర ప్రగతి పై కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు .నియోజకవర్గంలో కూడా మేము ఇప్పటికే కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగింది అన్నారు. ఆ విషయాలు కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కూటమి నాయకులపై ఉంది అన్నారు.నియోజకవర్గంలో కార్యకర్తలు తన గెలుపు కోసం చేసిన కృషిని, పడ్డ ఇబ్బందులను ఎన్నటికి మర్చిపోను అన్నారు..దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా అభిమానులు.మీరు రాజా ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన మా కుటుంబ సభ్యులు.రాజా ఉన్నతి కోసం ఎంతో శ్రమించి, ఎన్నో త్యాగాలు చేసిన మీరు , వారు దూరమైనప్పుడు నాకు అండగా నిలిచారు.నన్ను మీ ఇంటి ఆడపడుచు గా ఆదరించారు.ఊహించని మెజార్టీతో గెలిపించారు. అన్నారు.

కార్యకర్తల అభిమానంతో, ఆశీస్సులతో అసెంబ్లీలో అడుగుపెట్టిన తనకి అందరి ఋణం తీసుకోవలసిన ఆవశ్యకత ఉంది అన్నారు.తన గెలుపు గెలుపు అందరి గెలుపుగా భావించి , భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని, అందరి కోసం పనిచేస్తానని, సభాముఖంగా తెలియజేస్తున్నాను అన్నారు.

ఏడాది సమయంలో ఇప్పటివరకు ఎవరూ చేయని అభివృద్ధి మంచి పనులు నియోజకవర్గంలో చేసాం.ఏడాది కాలంలో తన హయంలో జరిగిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పై ఉంది అన్నారు మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లు సాధించుకోవడం జరిగింది.నియోజవర్గంలో సీసీ రోడ్లు,బీటీ రోడ్లు. సాగునీటి కాలువల అభివృద్ధి పనులు.. గోశాల నిర్మాణం, ఏలేశ్వరంలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం.పెదమల్లాపురం రోడ్డు నిర్మాణం.వాటర్ ట్యాంకర్ నిర్మాణం. అంగన్వాడి భవనాలు నిర్మాణం నియోజకవర్గంలో వివిధ పాఠశాలలకు అదనపు తరగతి గదులను , అదనపు తరగతులను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ నియోజవర్గానికి అవసరమైన నిధులను తీసుకురావడానికి అసెంబ్లీ వేదికగా పలుమార్లు మాట్లాడడం జరిగింది. రాష్ట్రంలో వివిధ మంత్రులను కలుస్తూ నియోజకవర్గ సమస్యలను వారికి తెలియజేయడం జరిగింది ఈ సంఘటనలు , విజయాలు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పేరిట ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుచున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు విద్యార్థుల కి అందజేసిన స్థానిక టిడిపి నేతలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ గురుకుల పాఠశాలల యందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను,నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమడ సత్యవతి చలమయ్య, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి, పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి, ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు.

నగరంలో కోనేటి బడి, లింగవరం కాలనీ, అంబేద్కర్ నగర్, జూనియర్ కళాశాల నందు నాయకులు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల కు అవసరమగు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకునే విధంగా పరిపాలన సాగిస్తోందని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం, అలాగే విద్యార్థులకు అవసరమగు పుస్తకాలు షూలు, బ్యాగ్, స్కూలు బట్టలు, ఇలా



అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు రావాలంటే అది ఒక్క విద్యతో మాత్రమే సాధ్యమని సందర్భంగా తెలిపారు. బాలయోగి గురుకుల బాలికలపాఠశాల ప్రిన్సిపల్ శారద నాయకులను పాఠశాలకు అభివృద్ధికి దోహద పడాలని నాయకులను కోరారు. శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ సూచనల మేరకు పాఠశాలకు కావలసిన,మౌలిక వసతులు,తో పాటు ప్రతి అంశంపై దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బి.అబ్బాయి , ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు వాగు రాజేష్, జొన్నడ వీరబాబు, కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను బిజెపి నేతలు గట్టిం వెంకట రమణ,రెడ్డి రాజు, కర్రోతు గాంధీ, రుచి రమేష్, విద్యా కమిటీ చైర్మన్ లు, పాఠశాల అధ్యాపకులు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర రధసారధిగా పివిఎన్ మాధవ్
### బీజేపీ జిల్లా కాకినాడ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు విజయవాడ రాష్ట్ర కార్యాలయం లో సోమవారం నామినేషన్లు స్వీకరణ కార్యక్రమంలో,ఇతరులు ఎవ్వరూ నామినేషన్ వేయకపోవడంతో సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారికి బిజెపి కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు



కూడా నూతన రాష్ట్ర అధ్యక్షుడు కి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు.గతంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్ గా ,ఆర్ ఎస్ ఎస్,బిజెవైఎంలోవివిధపదవుల్లో పార్టీ కి సేవలు అందించారు. మాధవ్ ఏకగ్రీవం కావడం పట్ల హర్షాన్ని తెలిపారు.మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందించారని శ్రీనివాస్ తెలిపారు.

## జూలై 5వ తేదీన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాభూమి జగ్గంపేట

గోకవరం రోడ్ లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా బ్రోచర్ వికాస పిడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికాస పిడి లక్ష్మణరావు మాట్లాడుతూ జులై ఐదో తేదీ శనివారం జగ్గంపేట గోకవరం రోడ్డు లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, కాకినాడ వికాసా సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల్లో నిరుద్యోగులు అందరూ ఈ జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు సాధించాలని ఈ జాబ్ మేళాలో సాఫ్ట్ వేర్, ఫార్మా, బ్యాంకింగ్, బిపిఓ, టెక్నికల్ రంగాలకు చెందిన సుమారు 33 కంపెనీలలో 1350 మందికి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని అని అన్నారు. పదో తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న 45 సంవత్సరాలు లోపు వారందరూ అర్హులు అన్నారు. 13000 నుండి 45 వేల వరకు జీతం లభిస్తుందని ఉద్యోగాన్ని పెట్టి భోజనం వసతి వంటి సౌకర్యాలు కూడా లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, చదరం చంటిబాబు, శీలం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు
### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి జ్యోతుల నెహ్రూ ప్రియ శిష్యుడు గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గల్లా రాము మాట్లాడుతూ దైవ సమానులు నా గురువు జ్యోతుల నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా వ్యక్తిగతంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ చైర్మన్ ఘాజింగం సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, నాగం వెంకటపతి, దాసరి సీతారామకృష్ణ, గేడ్డం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వివిధ వార్డులలో ఖాళీగా వున్న ఆశా కార్యకర్తల పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక జిల్లా ఆసుపత్రి పిపియూనిట్ వైద్యాధికారి కేసీకే నాయక్ తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. పట్టణంలోని స్థానిక లక్ష్మీపురం యూ.పి.హెచ్.సి పరిధిలోని 4వవార్డు రెండవ ఆర్టీసీ కాలనీ, శ్రీనివాసనగర్ యూ. పి.హెచ్.సి పరిధిలోని 32 వ వార్డు అహ్మద్ నగర్, ఇందిరానగర్ యూ.పి.హెచ్.సి పరిధిలోని 14 వ వార్డు సూగూరు సచివాలయాల పరిధిలో మొత్తం మూడు ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. దరఖాస్తు ఫారాలను సోమవారం నుండి ఈనెల 4 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపున సంబంధిత యూ.పీ. హెచ్.సి. కార్యాలయానికి చేర్చాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా దరఖాస్తుదారులు పదవ తరగతిలో ఉత్తీర్ణులై, వివాహితులై ఉండాలని చెప్పారు. అలాగే దరఖాస్తుదారులుతప్పని సరిగా స్థానిక వార్డు పరిధిలో నివసిస్తూ, 25 సం,,లనుండి 45 సం.ల వయసు కలిగి ఉండాలని తెలిపారు. వితంతువులు, విడాకులు పొందిన, భర్త నుండి విడిపోయిన లేదా నిరాశ్రయరాలైన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికి తోడు తెలుగు బాగా చదవటం, రాయటం తప్పనిసరిగా వచ్చి ఉండాలన్నారు. ఇకపోతే ఆరోగ్యం, సంక్షేమం, పారిశుద్ధ్యం, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం లాంటి సమస్యలపై పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చక్కగా ఇతరులకు వివరించే తత్త్వం, నాయకత్వ లక్షణాలు సమస్యల పరిష్కారానికి తగిన చొరవ, సానుకూల దృక్పథం కలిగివుండాలని సూచించారు. దరఖాస్తుదారులుదరఖాస్తు తోపాటునివాస ధ్రువీకరణ పత్రం,రేషన్ కార్డు,ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పదవతరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ ప్రతి జత చేయాల్సి ఉంటుందన్నారు. ఇకపోతే వైవాహిక స్థితి, వితంతువు/ విడాకులు పొందిన / భర్తనుండి విడిపోయిన / నిరాశ్రాయురాలైతే వ్యవహీకస్థితికి సంభందించి స్వంత డిక్లరేషన్ తదితర వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.

# విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాభూమి,హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు జస్ట్ సడ్లపల్లి పరిధిలోని పాఠశాలలో సోమవారం వైకాపా నాయకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వాటిని పంపిణీ చేశారు. వైయస్సార్సీపి హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి సేవాస్ఫూర్తితో విద్యార్థుల విద్యాబివృద్ధి కోసం విద్యా సామాగ్రి పంపిణీ చేసినట్లు వైకాపా ఆ వార్డు ఇంచార్జ్ నాయకులు శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్ తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు సూచించారు.లిఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కే.లక్ష్మీ రెడ్డి, గోపాల్ రెడ్డి, కొత్తింటి వెంకటేష్ రెడ్డి, తరుణ్, వీర, వినయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 6వరోజుకు చేరుకున్న కార్మికుల దీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న నిరాహార దీక్షలు సోమవారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, ఆప్కాస్ పొరుగు సేవల కార్మికులు గత నాలుగు సంవత్సరాల నుండి 9 మంది కార్మికులు చనిపోవడం, 17 మంది రిటైర్డ్ కావడం జరిగిందని, వీరి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని గత నాలుగు సంవత్సరాల నుండి అనేక సందర్భాలలో అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే బాలకృష్ణ కు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే ఇంతవరకు కార్మిక సమస్యల పైన ఏ ఒక్కరూ స్పందించడం లేదని, దీంతో కార్మికులు సంఘం నిర్ణయం తీసుకొని మా సమస్యలు పరిష్కరించాలని గత నెల 24వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికి ఆరు రోజులు గడిచినప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సందర్భంగా చైర్ పర్సన్ అన్ని వార్డుల కౌన్సిలర్లు అందరికీ కూడా వ్యక్తిగతంగా కార్మిక సమస్యలపై మాట్లాడాలని సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కౌన్సిల్ అయిన కార్మిక సమస్యలను చర్చించి తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తారని ఆశిస్తున్నామని, లేనిపక్షంలో సమ్మెలోకి వెళ్లడానికి కార్మికుల సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిఐటియూ పట్టణ కన్వీనర్ వీఆర్ రాము, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, కోశాధికారి ఆనంద్, సహాయ కార్యదర్శి రామచంద్ర, నాయకులు రామాంజప్ప, చంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, మహిళా నాయకురాళ్లు గంగ రత్నమ్మ, కవితమ్మ, సుబ్బులమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో ట్రాక్టర్ కింద పడి విద్యార్థి మృతి

## శోకసంద్రమైన ఉప్పరపల్లి.




ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ట్రాక్టర్ కిందపడి విద్యార్థి జస్వంత్( 20 ) మృతి చెందినట్లు లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పరపల్లి గ్రామ చెరువులో రైతులు ట్రాక్టర్ల ద్వారా భూములకు చెరువు మట్టిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో జస్వంత్ పిల్లలతో పాటు ట్రాక్టర్ పై వెళుతున్నాడు. ఆ సమయంలో ట్రాక్టర్ ఒక్కసారి కుదుపునకు గురి కావడంతో జస్వంత్ ట్రాక్టర్ మీద నుండి క్రిందకు పడ్డాడు. తలకు బలమైన గాయాలు తగలగా అక్కడ నుండి వెంటనే వాహనం ద్వారా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జస్వంత్ మృతి చెందాడు. ఉప్పరపల్లి చెరువు అధ్యక్షులు శ్రీనివాసులు కు జస్వంత్ ఏకైక కుమారుడు. ప్రస్తుతం పాలిటెక్నికల్ డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. కళాశాలలో ఉండాల్సిన కుమారుడు శవంగా మారడంతో కన్నీరు మున్నీరుగా వినిపించారు. వారిని చూచిన గ్రామస్తులు కూడా కంటి తడి పెట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయస్థాయి రగ్బీ పోటీలకు బ్రిడ్జి స్కూల్ విద్యార్థినిలు

## -అభినందించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు హిందూపురం బ్రిడ్జి పాఠశాల విద్యార్థినిల జట్టు అర్హత సాధించడం పట్ల మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అభినందించారు. గత నెల 28, 29వ తేదీలలో కర్నూలు ఆదర్శ విద్యా మందిర్ క్రీడా మైదానంలో జరిగిన రగ్బీ జూనియర్ బాలికల పోటీల్లో హిందూపురం బ్రిడ్జి పాఠశాల జట్టు రెండవ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. జాతీయస్థాయిలో పాల్గొనేందుకు అర్హత సాధించడం పట్ల మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అభినందించారు. అనంతరం విద్యార్థినిలకు ట్రోఫీ, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అమరావతిలో 50 ఎకరాల భూమిని కేటాయించండి

**పూలే, అంబేద్కర్ ఉపాధి కేంద్రాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు**

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్ర రాజధాని అమరావతిలో జ్యోతిబా పూలే, అంబేద్కర్ ఉపాధి కేంద్రాల ఏర్పాటు కోసం 50 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన రాష్ట్ర సచివాలయంలోబీసీ సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పూలే, అంబేద్కర్ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు కోసం భూమిని కేటాయించాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి యువతకు ఉపాధి అవకాశాల కోసం, మెరుగైన నైపుణ్యం పెంపుదల కోసం, నాణ్యమైన విద్య కోసం, మెరుగైన వైద్యం కోసం, ప్రకృతి వైద్యం కోసం, వివిధ సంస్థలకు రాజధాని ప్రాంతంలో ప్రభుత్వం ఆ సంస్థలకు నామినల్ ధరతో లీజు లేదా అప్పగించడము జరుగుతున్నదన్నారు. “ఈ విధానాన్ని స్వాగతించాలి.. ఎందుకంటే ఏపీ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి. ఈ విధానం వలన రాష్ట్ర ఆర్థిక ప్రగతి పెరుగుతుంది. ప్రభుత్వం కేటాయిస్తున్న విధానంలోనే రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బలహీన వర్గాలకు, 18 శాతం ఉన్న దళితులకు, 6 శాతం ఉన్న గిరిజనలకు, 8 శాతం ఉన్న మైనారిటీలకు, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధి, ఉద్యోగాలు, ఆయా కుటుంబాల్లోని మహిళల ఉపాధికి, ఆయా రంగాల్లో నైపుణ్యం పొందడానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకు, వారి వసతుల కల్పన కోసం, ఆ వర్గ ప్రజల సమావేశం కోసం, వారి పిల్లల వివాహల కోసం ప్రభుత్వం సహాయం చేయవలసిన బాధ్యత ఉంది. అందుకే వారి సామాజిక, ఆర్థిక పరిస్థితి మెరుగు పడడానికి ప్రభుత్వం అండగా నిలవాలని, అందుకోసం రాష్ట్ర రాజధాని అమరావతి కేంద్రంలో పూలే, అంబేద్కర్ ఉపాధి కేంద్రాలు ఏర్పాటుకు 50 ఎకరాల భూమిని కేటాయించాలి. ఇందుకోసం మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము” అని డాక్టర్ పోతుల నాగరాజు మంత్రులకు వివరించారు.మా విన్నపాన్ని పరిశీలించి జనాభాలో 88 శాతం ఉన్న బహుజన ప్రజల భవిష్యత్తు కోసం భూమిని కేటాయించి, అక్కడ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మంత్రులు కలిసిన వారిలో డా.పోతుల నాగరాజుతో పాటు యువత రాష్ట్ర అధ్యక్షులు శివరాం ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

# హత్య కేసును చేధించిన పోలీసులు -ఇద్దరు నిందితుల అరెస్టు

## -కొడవలి, ద్విచక్ర వాహనం స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



లేపాక్షి మండలం మైదుగోళంలో గత నెలలో జరిగిన హత్య కేసును పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించారు. మైదుగూడెం గ్రామానికి చెందిన రవికుమార్ (36) తొలుత కనిపించలేదని ఫిర్యాదు అందడంతో పోలీసులు అదృశ్యం నమోదు చేశారు, ఆ తర్వాత వచ్చిన సమాచారంతో లోతుగా దర్యాప్తు సాగించి హత్య కేసుగా నమోదు చేసి ఇందుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేయడంతో పాటు ద్విచక్ర వాహనం, కొడవలిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి హిందూపురం డి.ఎస్.పి. మహేష్ సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రవికుమార్ గత నెల 25వ తేదీ నుండి కనిపించడం లేదని తండ్రి అశ్వత్తప్ప ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే గతంలో 26వ తేదీన మృతుడి భార్య గీత తన భర్త రవికుమార్ మైదుగోళం కు చెందిన బోయ గోవిందరాజులు, బోయ ఆనంద్ కొడవలితో హత మార్చి తల, మొండెం వేరుచేసి పడవేశారని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా నిందితులు బోయ గోవిందరాజులు, బోయ ఆనంద్ లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు డి.ఎస్.పి. తెలిపారు. రవికుమార్ బోయ ఆనంద్ భార్యతో అక్రమ సంబంధం కలిగి ఉండడంతో ప్రవర్తన మార్చుకోవాలని రవికుమార్ ను పలుమార్లు హెచ్చరించారు. అయినప్పటికీ ఎలాంటి మార్పు రాకపోవడంతో పథకం ప్రకారం రవికుమార్ను హతమార్చేందుకు పన్నాగం రూపొందించుకున్నారు. గత నెల 24వ తేదీన మైదుగోళం శివారు ప్రాంతాల్లో మద్యం తాగినందుకు రవికుమార్ ను గోవిందరాజులు, ఆనంద్ పిలిచారు. దీంతో రవికుమార్ చికెన్ తయారు చేయించుకుని మద్యం సేవించేందుకు వెళ్లారు. రవికుమార్ పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించుకున్న గోవిందరాజులు, ఆనంద్ లు ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం కొడవలితో నరికి మెడ మొండెం వేరుచేసి సమీపంలోని కుంటలో మెడభాగాన్ని పారవేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాలన్నారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి హత్య కేసుగా నమోదు చేసి మెజిస్ట్రేట్ ఎదురుగా ప్రవేశపెట్టగా రిమాండ్ ఆదేశించినట్లు డి.ఎస్.పి వివరించారు. ఈ సమావేశంలో సిఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్సైలు నరేంద్ర, మునీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చోళ సముద్రం టోల్ గేట్లో ఎస్సై నరేంద్ర వాహన తనిఖీలు.

## రోడ్డు నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహన చోదకులకు హితవు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని చోళ సముద్రం టోల్గేట్ లో సోమవారం సాయంత్రం ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహన చోధకులకు పలు సూచనలు సలహాలను అందజేశారు . ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ, ద్విచక్ర వాహన చోదకులు అతివేగంగా వెళ్లరాదన్నారు. రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం కావచ్చు అన్నారు. మత్తు పానీయాలను సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనానికి అవసరమైన రికార్డులను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఆ సమయంలో అటుగా వచ్చిన పలువురు గార్మెంట్ మహిళలను చూసి ఒకే ఆటోలో ఇంత మంది రాకూడదని తెలిపారు. ప్రమాదాలు జరిగితే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణస్వామి తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

# వార్డుల సమస్యలపై కౌన్సిలర్లు ధ్వజం

**పట్టణ అభివృద్ధికి అధికారులు సహకరిస్తేనే కౌన్సిలర్లకు మంచి గుర్తింపు లభిస్తుంది**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




పట్టణంలోని వార్డుల సమస్యలపై పలువురు కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధికి అధికారులు సహకరిస్తేనే మాకు కౌన్సిలర్లుగా ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని కౌన్సిలర్లు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం అజెండాలోని పలు అంశాలపై అభ్యంతరాలను తెలుపుతూ,మాకు సరైన న్యాయం జరగాలని వారు తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో కొన్ని ఇండ్లకు ప్లాన్ అప్రూవల్ తీసుకున్న కూడా ఎందుకు అధికారులు అడ్డుపడుతున్నారని వారు ఇంజనీరింగ్ సెక్షన్ ను ప్రశ్నించారు. కేబుల్ వైర్లకు వేసేందుకు రోడ్డును డ్యామేజ్ చేస్తున్నా కూడా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని కౌన్సిలర్లు నిలదీశారు. పట్టణంలో ప్రతి ఇంటికి ప్లాన్ అప్రూవల్ అయిన వెంటనే అడ్డుకోకూడదన్న విషయం కూడా అధికారులకు ఎందుకు తెలియకపోతోందో అర్థం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కౌన్సిలర్ చ%శీ%దమూరి నారాయణరెడ్డి, తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ,ఇక మీదట ప్లాన్ అప్రూవల్ అయిన తర్వాత నిర్మాణాలను అడ్డుకుంటే సహించేది లేదని వారు స్పష్టం చేశారు.కమిషనర్ ఇందుకు స్పందిస్తూ పట్టణంలో దాదాపు 363 ఇళ్లకు చలానా తక్కువ ఉన్నట్టు గుర్తించి నోటీసులు జారీ చేసి వాటిని రెటిపై చేయడం జరిగిందన్నారు. జనరల్ ఫండ్స్ ను చట్టం ప్రకారమే నిధులు ఖర్చు పెట్టాలని తెలిపారు.తదుపరి కౌన్సిల్లో యోగా అసోసియేషన్ కు మున్సిపల్ కాంప్లెక్స్ పైన స్థలం కేటాయించకుండా తీర్మానం చేశారు. అంతేకాకుండా కాయగూరల మార్కెట్ వద్ద వ్యాపారస్తులు లక్షలు వెచ్చించి గదులు చిన్నపాటి దుకాణాలు పెట్టుకున్నారని, కానీ వారికి వ్యాపారం జరగడం లేదని తెలిపారు. ఇందుకు కారణం కాయగూరల మార్కెట్ బయట పదుల సంఖ్యలో దుకాణాలు పెట్టడం వల్లనే వారు నష్టపోతున్నారని, బయట పెట్టుకున్న దుకాణాలను వెనివెంటనే అధికారులు తొలగించాలని తెలిపారు. పట్టణాలలో కొళాయి పైపులైన్ల కోసం గుంతలు తవ్వి వాటిని అలాగే వదలడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం ఇస్తూ కౌన్సిలర్లకు న్యాయం జరిగే విధంగా తాము తమ విధులను నిర్వర్తిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ శంషాద్ బేగం,వేముల జయరాం రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్,ఆర్ ఐ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు,సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు మద్దతు ఇచ్చారు...

## -నేడు ఆ సమస్యలను పరిష్కరించండి..

## -అధికార పార్టీని ప్రశ్నించిన ప్రతిపక్షం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నాడు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు ఎన్నికలు సమీపిస్తున్నాయని మద్దతుపై మద్దతు ఇచ్చి కార్మికులను రెచ్చగొట్టి మరీ ఆందోళన కార్యక్రమాలు చేయించారు, అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున తో పాటు పలువురు వైసిపి కౌన్సిలర్లు అధికార పార్టీని ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉండడంతో పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, వైస్ చైర్మన్ లు జబివుల్లా, బలరామిరెడ్డిలతో పాటు కౌన్సిలర్లు అందరిని కార్మికులు కలిసి విడివిడిగా వినతులను అందించి తమ సమస్యపై కౌన్సిల్ లో చర్చించి పరిష్కరించాలని కోరారు. ఈ అంశంపై పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ, ఎన్నికల ముందు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వారి సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేశారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కూటమి నేతలు వారికి పూర్తిగా మద్దతు ఇచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరిస్తూ జీఓను విడుదల చేయడం జరిగింది. నాడు ప్రభుత్వం ఇచ్చిన జీఓను అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశుద్ధ్య కార్మికులు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులకు నిబంధనల మేరకు అన్ని విధాలా న్యాయం చేస్తామన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో 60 సంవత్సరాలు పైబడి విశ్రాంతి పొందిన కార్మికులు 17 మంది, విరుతోపాటు విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు అడుగుతున్నారని, ఇందులో ఇప్పటికే 8 మంది కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించి, కౌన్సిల్ ఆమోదం సైతం తీసుకొని కలెక్టర్ కు పంపడం జరిగిందని తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే వారిని తీసుకుంటామన్నారు. మిగిలిన కార్మికుల కుటుంబాల్లోనే ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని, కౌన్సిల్ ఆమోదంతో నివేదికను కలెక్టర్ కు పంపిస్తామని, కలెక్టర్ అనుమతులు ఇచ్చిన వెంటనే వారిని సైతం ఉద్యోగాల్లో తీసుకుంటామన్నారు. రాష్ట్రస్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు మా చేతుల్లో లేవన్నారు. కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, ఏపీ మున్సిపల్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, ఫెడరేషన్ నాయకులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## జిల్లా పరిషత్ సమవేశం నకు పూర్తి సమాచారంతో హాజరు కావాలి

ప్రజాభూమి అమలాపురం



జూలై రెండో తేదీ బుధ వారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సర్వసభ్య సమావేశానికి ప్రతీ జిల్లా అధికారి పూర్తి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి సర్వసభ్య సమావేశం నిర్వహణ పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సమాచారంతో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావే శానికి హాజరై గౌరవ సభ్యులు కోరిన సమా చారాన్ని అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారుల దేనిని ఆదేశించారు. జిల్లాస్థా యి అధికారులు పాల్గొ న్నారు

## ఆక్వా చెరువుల తవ్వకాలను నిలిపి వేయాలని ఫిర్యాదు

ప్రజాభూమి అమలాపురం





అమలాపురం శివారు కిత్తనచెరువు పంచాయితీలో అక్రమ చెరువుల తవ్వకాలతో పంటపొలాలకు నష్టం కలుగుతుందని వెంటనే తవ్వకాలు నిలుపు చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం లో సత్తి ధనలక్ష్మి ఫిర్యాదు చేసారు.తమ పొలాలను ఆక్వా ముప్పు నుండి కాపాడాలంటు కలెక్టర్ కార్యాలయంలో రెండవ సారి ధనలక్ష్మి ఫిర్యాదు చేసారు. ఉప్పలగుప్తం మండలం కిత్తన చెరువు గ్రామ పరిసరాలలో తన భూమికి ఆనుకుని కొందరు అక్రమ ఆక్వా చెరువులు తవ్వుతున్నారని,తవ్వకాలు నిలుపుదల చేయాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి గత ఐదు రోజులుగా చెరువుల తవ్వకాలు యధావిధిగా కొనసాగడంతో ధనలక్ష్మి ఫిర్యాదు చేశారు.

## మీకోసం లో ఎనిమిది అర్జీలు

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 8 అర్జీలు వచ్చినట్లుగా ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈమేరకు ఈవిషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రీ %-%సర్వే లో తప్పులు సరి చేయాలని రెండు,దారి మార్గము పాడు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఒకటి , పంచాయితీ నిధుల దుర్వియోగంపై రెండు, వ్యవసాయభూమి ఆన్ లైన్ లో పేరు మార్పు చేయాలని కోరుతూ మరోకటి, జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం ఏర్పటు చేయాలని కోరుతూ ఒకటి,గ్రామ సేవకులు న్యాయమైన కోరికలను పరిష్కరించాలనీ కోరుచూ ఒకటి మొత్తం 8 ధరఖాస్తు స్వీకరించి నట్లు పేర్కొన్నారు.

## రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద విలేకరులు నిరసన ధర్నా .
### డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఆర్డీవోకు అందజేత.






ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే, నియోజకవర్గం ఎలక్ట్రా నిక్ మీడియా అసోసియేషన్, నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టు నిరసన ధర్నా నిర్వహించారు . ఈమేరకు సోమవారం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, ఈనెల 28వ తేదీన హైదరాబాద్ మహా టీవీ కార్యాలయంపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే నని ప్రజాస్వామ్యంలో వ్యవస్థలపై దాడి చేయడం ప్రజాస్వామ్యం మనుగడకు తీరం నష్టం కలిగిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈసంధర్బంగా డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారిణి దేవరకొండ అఖిల కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా పలువురు వచ్చి సంఘీభావం తెలపడమే కాకుండా నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్టాఫ్ నర్సులకు ఏరియా ఆసుపత్రిలో శిక్షణ

ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు రామచంద్రపురం డివిజన్ సంబంధించిన 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల స్టాఫ్ నర్స్ లకు జాతీయ వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, ఫిజియోథెరపీ కార్యక్రమంలో పై శిక్షణ కార్యక్రమమును ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎస్.ప్రవీణ్ ప్రారంభించారు. ఈమేరకు సోమవారం వృద్ధుల ఆరోగ్యనికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి, సంరక్షణ, సహాయము ఆరోగ్య మౌలిక సదుపాయాలు కల్పించుట, వారినికి ఒకసారి ప్రత్యేక క్లినిక్ వారి కోసం కండక్ట్ చేయాలని తెలిపారు. ఫిజియోథెరపీలో వ్యాయామాలు చేయించుట, కోల్డ్ , హాట్ థెరపీ ద్వారా నొప్పిని, వాపుని తగ్గించవచ్చని తెలిపారు. స్ట్రెస్ అనేది ఆలోచన ద్వారా వస్తుందని కోపం , నిరాశ వంటి భావోద్వేగాలు కలగకుండా యోగ, ధ్యానం వంటి పద్ధతులు పాటించాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి మేఘన , జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం టీం ఎస్ అనూష ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రధర్ రావు , నర్సింగ్ సూపర్డెంట్ జయప్రద , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం వేడుక

ప్రజాభూమి,రామచంద్రపురం.




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామచంద్రాపురం. మాతమెటిక్స్, కామర్స్ విభాగాల అధ్వర్యంలో జాతీయ గణాంక శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సోమవారం భారత గణాంక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని కళాశాల లెక్చరర్ టి. శ్రీనివాస్ రెడ్డి ప్రార్థనతో ప్రారంభించి,ప్రొఫెసర్ పి. సి. మహలనోబిస్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లు అర్పించారు. ఈసందర్భంగాప్రిన్సిపాల్ సి హెచ్ రామకృష్ణ గణాంక శాస్త్ర ప్రాముఖ్యతపై విలువైన సందేశాన్ని అందిస్తూ గణాంక శాస్త్రం అనేది ఒక సబ్జెక్టుగానే కాకుండా మన రోజువారి జీవితంలో కూడా ఒక భాగం అని తెలియజేశారు. కామర్స్, విభాగానికి ఇన్చార్జ్ ఆర్. వేంకటేశ్వరులు గణాంకాల సామాజిక వాడకంపై ప్రసంగించారు. అనంతరం గణిత విభాగానికి ఇన్చార్జ్ వై. పద్మజ 75 సంవత్సరాల నేషనల్ సాంపుల్ సర్వే – ఒక సమీక్ష" అనే ప్రధానాంశంపై తన ప్రసంగాన్ని ఉల్లేఖనీయంగా ముందుంచారు. కార్యక్రమంలో విద్యార్థులు గణాంక శాస్త్ర ప్రాముఖ్యత, నేషనల్ సాంపుల్ సర్వే యొక్క ప్రయోజనాలు వంటి అంశాలపై ఆసక్తికరమైన ప్రసంగాలు చేశారు. కార్యక్రమం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## ప్రభుత్వ పనితీరుపట్ల అర్జీదారుల లో నమ్మకాన్ని పెంపొందించాలి : కలెక్టర్ మహేశ్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదా రులలో నమ్మకాన్ని పెంపొం దించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం గోదావరి భవన్ నందు నిర్వహిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో సుమారు గా 250 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి జిల్లా రెవెన్యూ అధికారి రాజకు మారి ద్వామా పిడి మధుసూదన్, ఎస్ డి సి కృష్ణమూర్తి డి ఎల్ డి వో రవీంద్రలతో కలసి అర్జీదారులనుండి స్వీకరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమ వారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధి త జిల్లా అధికా రులకు అదే రోజు సమర్పించి పరిష్కారానికి చర్యలు గైకొంటూ నిర్దేశిత గడువు లోపల ప్రతి అర్జీకి నాణ్యతతో పరిష్కారాన్ని అర్జీదారుల సంతృప్తి కొలమానంగా పరిష్కార మార్గాలు చూపా లన్నారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారు ల విజ్ఞాపనలను స్వీక రించి, అందుబాటులో ఉన్న అధికారులకు సమస్యలను నివేదించి అందుబాటులో లేని అధికారుల కార్యాలయా నికి ఆన్లైన్ ద్వారా అర్జీలు సమర్పించారు. నిర్దేశిత గడువు లోగా పరిష్కారాలకై చర్యలు గైకొనాలని ఆదేశిం చారు. గడువు దాటిన అర్జీలకు ఆస్కారం లేకుండా సకాలంలో పరిష్కార మార్గా లు చూపాలని ఆదేశించారు. అర్జీలు సత్వర పరిష్కా రానికై ఎప్పటికప్పుడు క్రియాత్మకం గా స్పందించి నిర్దేశిత గడువు లోపల నాణ్యతతో పరిష్క రిం చాల్సిన ఆవశ్యకత ఎంతై నా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో డిసిహెచ్ ఎస్ కార్తీక్ డిపిఓ శాంత లక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ పంచా యితీరాజ్ %o.వ% లు కృష్ణారెడ్డి , పి రామకృష్ణారెడ్డి ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, , డీఎస్ఓ ఉదయ భాస్కర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల రక్షణకు తోడ్పాటు:జిల్లా జె సి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం

నూతనంగా ఏర్పడిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి వినియోగ దారుల హక్కులను రక్షించడానికి ప్రోత్సహించడానికి తోడ్పా టును అందిస్తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలో నూతనంగా అంబెద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా వినియో గదారుల రక్షణ మండలి సభ్యులతో సమావేశం నిర్వహించి మండల విధి విధానాలపై అవగాహన పెంపొందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత నూతనంగా మండలినీ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. వస్తువులు, సేవల నాణ్యత సామర్థ్యం, స్వచ్ఛత ధర ప్రమాణం తెలుసుకునే హక్కుతో పాటు వ్యాపా రంలో అనుచిత పద్ధతుల బారిన పడకుండా వినియోగదారులను కాపా డాల్సిన బాధ్యత కమిటీకి ఉందన్నారు.

విని యోగదారుల హక్కులపై అవగా హన బాధ్యత మం డల సభ్యులదేనన్నారు. వినియోగదారులకు హక్కుల గురించి భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, పరిష్కారం పొందే హక్కు ఉందన్నారు. మోసాలను నివారించడం,తప్పుడు వాణిజ్య పద్ధతులు, లోపభూయిష్టమైన వస్తువులు, నాసిరకం సేవలను గుర్తించి వాటిని అరికట్టడానికి చర్యలు తీసు కోవడం చేయాలన్నారు వినియోగదారుల ఫిర్యా దులను స్వీకరించి, వాటిని పరిశీలించి, త్వరి తగతిన పరిష్కరించి పరిహారాలను అందజే యాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కడప ఉదయ భాస్కర్ మాట్లా డుతూ వాణిజ్య సంఘాలు, పౌర సమాజ సమూహాలతో కలిసి పనిచేయడంతో పాటుగా వినియోగ దారుల రక్షణ మండలి సభ్యులువస్తువులు లేదా సేవలకు సంబంధించిన ఫిర్యాదు లను స్వీకరించి విచారణ లు నిర్వహించి, అవసర మైతే సాక్ష్యాలను సేకరి స్తూ వినియోగదారులకు న్యాయబద్ధమైన సేవలను అందించాలన్నారు.

లోప భూయిష్టమైన వస్తువులను మార్చమని, లోపాలను సరిచేయమని, ధరను తిరిగి చెల్లించమని, నష్ట పరి హారం చెల్లించమని లేదా తప్పుడు వాణిజ్య పద్ధతులను నిలిపివే యమని ఆదేశాలు జారీ చేసే అధికారం మండలికి ఉందన్నారు ముందుగా ఏ వ్యాపారి లేదా సేవా ప్రదాత వల్ల నష్టపో యారో వారికి ఒక నోటీసు ద్వారా మీ సమస్యను స్పష్టంగా వివరించి, మీరు ఏమి ఆశిస్తున్నారో తెల పాలన్నారు ఈ కార్యక్రమంలో పౌరసరఫ రాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్, వినియోగ దారుల పోరం సభ్యులు అరిగెల బలరా మ్మూర్తి ఆదిత్య కిరణ్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగు తుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు గై కొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచుల కు వెళ్లే మార్గాలకు ట్రెంచు లు త్రవ్వడం జరిగిందని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఈ నిషేధం అమలవు తుందని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం తాత పూడి లలో ఇసుక త్రవ్వకాలకు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ పరిమాణంలో ఇసుక రీచులలో తవ్వకాలు అక్రమం గా నిర్వహిస్తున్నారా అనే కోణంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించి బిల్లులు జనరేట్, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ నిషేధిత సమయంలో నిర్వహించరాదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ నిబంధనల అతిక్రమించరాదన్నారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణ రంగాల అవసరాలకు ఇసుక నిల్వ కేంద్రాల నుండి మాత్ర మే ఇసుకను సరఫరా చేస్తా రని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని ఇసుక రీచ్ లు వద్ద భూగర్భ గనుల శాఖ పటిష్ట నిఘాతో నిషేధపు ఆజ్ఞలు అమలు చేస్తోందని తెలిపారు. నదీ గర్భంలో ఇసుక తవ్వ కాలు నిషేధిత సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు ఇసుక నిల్వలను చేయడం జరిగిందని ఏ అవసరానికైనా నిల్వ కేంద్రం నుంచి ఇసుకను సరఫరా చేస్తారన్నారు. నదీ గర్భంలో ఇసుక రీచులకు గతంలో ఉన్న రహదారులకు అడ్డంగా ట్రెంచులు త్రవ్వ వడంతోపాటుగా నదీ గర్భంలోకి వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ తనిఖీ కార్య క్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాల కులు ఎల్. వంశీధర్ రెడ్డి ఆర్డీవో డి అఖిల, తాహ సిల్దార్ డి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏలూరు ఏ జి కిషోర్ బాబు రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుదాం:డా. చప్పిడి .

ప్రజాభూమి,
రామచంద్రపురం.




రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా దిద్దేందుకు మన వంతు కృషి చేద్దామని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ,డైరెక్టర్ కాకినాడ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆర్.ఎం.పి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామీణ వైద్యులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు, వాటికి తీసుకోవలసిన కనీస జాగ్రత్తలను గూర్చి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో ప్రతి గ్రామీణ వైద్యుడు పాలుపంచుకోవాలని తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని దానికి గ్రామీణ వైద్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




అనంతరం జూలై 1వ తేదీ డాక్టర్స్ డేని పురస్కరించుకుని రూరల్ మెడికల్ ప్రాటిషనర్స్కు సి.ఎం.ఇ. వర్క్షాప్ జరిగింది. కార్యక్రమానికి సొసైటీ ప్రదాన కార్యదర్శి గునిపే శోభన్ బాబు స్వాగతం పలికారు. జి.జి.హెచ్. అనస్తీషియ హెచ్.ఒ.డి. డాక్టర్ ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్స్ నిపుణులు డాక్టర్ బొండా సూర్యరావు, చెస్ట్ ఫిజిషియన్ డా ముత్తా వంశీకృష్ణ, దంత వైద్యులు డా చైతన్య ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా డా ప్రసన్నకుమార్, డాక్టర్ బొండా సూర్యరావు, డాక్టర్ ముత్తా వంశీకృష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ చప్పిడి వెంక టేశ్వరరావులు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు డా బి.సి. రాయ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉత్తమ వైద్యులుగా ఎదగాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు గ్రామీణ వైద్యులు కృషి చేయాలన్నారు. డాక్టర్ దే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా?ప్రసన్నకుమార్, డా? సూర్యరావు, డా? వంశీకృష్ణ, డా? చైతన్య, సీనియర్ ప్రాక్టీషనర్స్ డా? సత్యనారాయణ, డా?చలం, డా. కృష్ణారావు, డా. పోలారావు, డా. ప్రసాద్ లను సాలువా కప్పి, పులమాలలు వేసి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ దంగేటి వెంకటరమణ,డా. కె. వి. వి. సత్యనారాయణ, డా. సుధాకర్, డా. శ్రీను పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## రంగారావు మాస్టారు సేవలు మరువలేము.
### పదవీవిరమణ సభలో పలువురు ప్రశంసలు.

ప్రజాభూమి,కాజులూరు .



పదవీవిరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే కానీ జీవితానికి కాదని ,మిగిలిన శేష జీవితం అంతా కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని, సుదీర్ఘ కాలం పాటు రంగారావు మాస్టర్ అందించిన సేవలు మరువలేమని కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దంతులూరి అనంత వర్మ అన్నారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులుగా గత 35 సంవత్సరాలుగా సేవలందించిన ఆయన నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన మల్లి నిన్నుపూడి రంగారావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నోమెళకువలు నేర్పి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం లో రంగారావు చాలా కృషి చేశారని పలువురు ఈ స ం ధ ర్భ ం గా కొ ని య ా డా ర ు . ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి , విమర్శకులు దాట్ల దేవదానం రాజు ,పాఠశాల డైరెక్టర్ దంతులూరి కొండరాజు , విశ్రాంత హెచ్.ఎం . ఎస్ కే వీరభద్రరాజు , జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, రెడ్డి నాయుడు ,మాజీ సహకార సంఘ అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు ఉపాధ్యాయుల స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ ,వెలువలి రామం, వరదా వెంకట నాగేశ్వరరావు, కనుమూరి రామకృష్ణ, పలువురి విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు....
### కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సత్యానందరావు....

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎస్సై అశోక్ స్వగ్రామైన నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అద విధంగా కానిస్టేబుల్ జీవన్ కుటుంబ సభ్యులను ఆలమూరులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇరువురు మంచి వ్యక్తులని, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ సుధాకర్




ప్రజాభూమి పోరుమామిళ్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు విజయవాడ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే ఐటి మినిస్టర్ నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిన్నారు. ఆయన పోరుమామిళ్ల పలు సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు.

# ఉద్యమాల పుట్టినిల్లు ఎస్టీయులో సభ్యులుగా చేరండి

## ఐఆర్ ప్రకటించకపోతే ఉద్యమం తప్పదు-సభ్యత్వనమోదులో ఎస్టీయు నాయకులు




ప్రజాభూమి పోరుమామిళ్ల : ఎన్నోరకాల ఉద్యమాలను ముందుండి నడిపించిన మాతృసంఘం ఎస్టీయు అని ఆ సంఘ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా నాయకులు పేర్కొ న్నారు. సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగా మండలశాఖ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు వెంకటరెడ్డి,ప్రసాద్ ల ఆధ్వర్యంలో కలసపాడులో జరిగిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే 1947 జూన్ 9వ తేదీన ఆవిర్భవించినది మొదలు ఈనాటి వరకు ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా ఎస్టీయు పనిచేస్తుందన్నారు.గత ప్రభు త్వాలపై పోరాడి సాధించుకున్నఎన్నో రకాల ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడిచేలా వ్యవహరించడం సరికాదన్నారు జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు,ఎస్వీ.సత్యనారాయణలు మాట్లాడుతూ పదకొండవ పీఆర్సీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికి కూడా పీఆర్సీ కమీషన్ ను నియమించక పోవడం,మధ్యంతరభృతి ప్రకటించకపోవడం సరికాదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పీఆర్సీ ప్రకటించి,30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు.అదేవిధంగా పెండింగులో ఉన్న నాలుగు డి.ఎ లను ప్రకటిం చాలని,పదకొండో పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పదవీవిరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యా యుల గ్రాట్యుటీ,హాఫ్ పె లీవ్ ఎన్ క్యాష్ మెంట్ చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు.సమస్యల పరిష్కారంలో ఇలానే మొండిగా వ్యవ హరిస్తే భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు శివారెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,వినోద్ కుమార్,నాగిరెడ్డి,రాజారెడ్డి,ప్రధానోపాధ్యాయుడు బి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ లో విధ్యార్ధులకు కౌన్సిలింగ్ ప్రక్రియ




ప్రజాభూమి, వేంపల్లె

ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ లో యుజి అడ్మిషన్స్ 2025 మొదటిరోజు కౌన్సెలింగ్ ప్రక్రియ విజయవంతంగా సాగినట్లు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. 538 మంది విద్యార్థులకు గాను 481 మంది (34 మంది విద్యార్థులు రేపటి కౌన్సిలింగ్ కి హాజరు కావలసిన వారితో కలిపి) హాజరై ప్రవేశం పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ఎంపికైన మొదటి మూడు ర్యాంకుల విద్యార్థులకు ప్రవేశ పత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేసి ప్రారంభించారు. మొదటిరోజు కౌన్సెలింగ్ ప్రక్రియను విజయవంతం చేసినందుకు తగిన ఏర్పాట్లు, వసతులను కల్పించిన అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, డీన్ అకాడమిక్ డాక్టర్. రమేష్ కైలాష్, ఆర్థిక అధికారి కోటేశ్వరి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు లింగమూర్తి, జ్ఞాన వెంకట్ , అసోసియేట్ డిన్స్ రాఘవరెడ్డి, రఫీ, నవీన్, క్యాంపస్ మెయింటెన్స్ ఇంచార్జ్ పవన్ కుమార్, పిఎస్ఈఎం కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, పీఆర్వో డాక్టర్ తిరుపతి రెడ్డి, అధ్యాపక మరియు అధ్యాపకేతరులు మరియు యన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపా సమావేశంలో పులివెందుల మైనార్టీ నేతలు

ప్రజాభూమి, పులివెందుల



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పులివెందుల మైనార్టీ నేతలు పాల్గొన్నారు.సోమవారం తాడేపల్లి లో ఏపీ మైనా రిటీ సెల్ ప్రెసిడెంట్ ఖాదర్ బాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా సజ్జల రామకృష్ణా రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, అంజాద్ బాషా, ఎమ్ ఎల్ సి లు ఇషాక్ బాషా, రుహుల్ల , మాజీ చైర్మన్ రసూల్, నాయకులు పాల్గొని ప్రసం గించారు.ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడు తూ మైనారిటీలకు ఇచ్చినటువంటి హామీల అమలులో విఫలమైందని వీటిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన పోరాడాలన్నాడు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ అధ్య క్షుడు ముల్లా, బషీర్ తది తరులు పాల్గొన్నారు. అంతకుముందుగా సజ్జల రామకృష్ణారెడ్డిని మైనార్టీ నాయకులు దుశ్శాలవాతో సత్కరించారు.

# అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను పరిశీలించిన బద్వేల్ టిడిపి ఇంచార్జి రితిష్ రెడ్డి, డిసిఒ ఉదయశ్రీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బి.కోడూరు మండలం లోని అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల ను పరిశీలించిన బద్వేల్ టీడీపీ సమన్వయకర్త రితీశ్ రెడ్డి, కడప డి.సి.ఓ ఉదయ శ్రీ రాష్ట్ర మంత్రి బాల వీర ఆంజనేయులు ఆదేశాల మేరకు పాఠశాల ను పరిశీలించారు. పాఠశాల కు కావలసిన మౌలిక సదుపాయాలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అభివృద్ధి చేస్తాం అన్నారు. గత పాలకులు నాడు నేడు పనులు చేశామని ప్రచారాలు చేసుకున్నారు తప్ప అప్పుడు ఈ పాఠశాల వారి కంటికి కనిపించలేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఈ పాఠశాల సంబంధిత శాఖ మంత్రి పరిశీలించి పాఠశాలకు నూతన భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఎలాంటి పురోగతి లేదని రితీశ్ రెడ్డి



ఆరోపించారుపాఠశాలల గురించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

# నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటాం: నత్త నడకన సూపర్ ఫిక్స్ పథకాలు

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమ,ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజల కు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు వేచి చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నా యని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 12 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభు త్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమని స్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెం దులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజ లు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందు కు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్య లను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.



# గురుపౌర్ణమి కి ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడు

## త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం

ప్రజాభూమి, పులివెందుల

వచ్చే నెల 10 వ తేదీన రాబోవు గురు పౌర్ణమి పండుగను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధా నంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కడప కమిటీ అధ్యక్షుడు నవనీశ్వర్ రెడ్డి,సభ్యుల ఆధ్వర్యంలో కడప మండలం లోని దేవుని కడప లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా పూజించా లని కృష్ణుని గొప్పతనం గురించి వివరించారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలన్నారు. ఆషాడమాసం లో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక– ప్రబోధ సేవా సమితి సభ్యులు కె వెంకట రమణ, సి ఈశ్వర్, పీ సదానందుడు, జి ఎల్లారెడ్డి, రామనాథం పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఉద్యోగ జీవితంలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణన్నది తప్పనిసరి అని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. ప్రగతి పేర్కొన్నారు. సోమవారం కళాశాల హిందీ అధ్యాపకురాలు యశోదా దేవి పదవీ విరమణ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ యం. ప్రగతి మాట్లాడుతూ, నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న కళాశాల హిందీ అధ్యాపకురాలు డా. యం. యశోదాదేవి తన ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చుదిద్దడమే కాకుండా, కళాశాల న్యాక్ గ్రేడింగ్ కి వెళ్ళే సందర్భంలోనూ, న్యాక్ "ఏ "గ్రేడింగ్స్ సాధించడంలోనూ ముఖ్యపాత్ర పోషించారన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యార్థులకు తరగతులను తీసుకోవడానికి, ప్రతివారం యోగా మెళకువలను బోధించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని పలు డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొని పదవీ విరమణ పొందిన అధ్యాపకురాలితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేసులు, ఐక్యూసీ కోఆర్డినేటర్ డా. శ్రీ లక్ష్మి, అధ్యాపకులు డా. శ్రీధర్, ఎల్ ఆర్ రమేష్, భోజప్ప, ప్రకాష్ రావు, పార్వతి, రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొని ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగిని సన్మానించారు.

# మొహరం పండుగను శాంతియుతంగా నిర్వహించు కోవాలి: ఆర్డీవో మహేష్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



మొహరం పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్ డి ఓ అధ్యక్షతన పోలీస్ శాఖ మున్సిపల్ శాఖ,వైద్యశాఖ, వాటర్ సప్లై శాఖ, విద్యుత్ శాఖ, ఫైర్ ఆఫీసర్, ఎంపీడీవోలు, తాసిల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ, మొహరం పండుగ సందర్భంగా తగిన భద్రత,చర్యలు, పారిశుధ్య ఏర్పాట్లు, ఆరోగ్య సదుపాయాలు, తాగునీటి సరఫరా, రాత్రివేళ విద్యుత్ వెలుగు, అత్యవసర సేవలు వంటి ఏర్పాట్లపై అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని వారు తెలిపారు.ప్రతి శాఖ అధికారులు తన కార్య చరణ పథకాన్ని సమీక్షించి, సమయానికి సేవలు అందించాలన్నారు.

ఊరేగింపు మార్గాలలో బలహీనమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి శాఖ మధ్య సమన్వయం మెరుగుపడాలని, మొహరం పండుగ ప్రశాంతంగా భద్రతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు తగిన ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు.

పట్టణంలో మరో మూడు పోలింగ్ బూత్ ఏర్పాట్ల పరిశీలన ప్రతినెల ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని ఆర్డిఓ మహేష్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు,ఓటర్లు పట్ల పలు ఫిర్యాదులు రావడం,సలహాలు స్వీకరించడం జరిగింది.ఇందులో భాగంగా ధర్మవరం పట్టణంలో ఓటు వేయడానికి పోలింగ్ బూత్ల సమస్యను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తేవడంతో, పట్టణంలోని గిర్రాజ కాలనీ రాజేంద్రనగర్ సుందరయ్య నగర్ లలో పోలింగ్ బూత్ ఏర్పాట్ల కొరకు భవనాలను పరిశీలించడం జరిగిందన్నారు. తదుపరి మరోసారి వివిధ రాజకీయ పార్టీ ప్రతిదీరులతో సమావేశమై ఒక నిర్ణయం తీసుకొని నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు సీనియర్ ఎలక్షన్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముచ్చురామి గ్రామంలో రైతుల పొలాల రహదారుల సమస్యలను పరిష్కరించాలి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



మండల పరిధిలోని ముచ్చురామి గ్రామం రైతుల రహదారుల సమస్య పరిష్కరించాలని ఎమ్మార్వోకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల పొలాల్లో కొంత మంది వ్యాపారస్తులు భూమిని కొనుగోలు చేసి పక్కనున్న రైతులకు రహదారుల సమస్యలను తీసుకొని రావడం జరిగింది అన్నారు. రైతులు పొలాలకు వెళ్లే దారిని పూర్తిగా మూసివేసి కంచె వేయడం జరిగింది అని తెలిపారు. కావున తాసిల్దార్ గా మీరు వెంటనే ఈ రైతుల దారి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, మరియు రైతులు కిష్ట,లక్ష్మయ్య, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న కూలీలను వెంటనే మంజూరు చేయండి

## సిపిఎం నాయకులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద కూలీగా పని చేస్తున్న వారి కూలీలకు రావలసిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే మంజూరు చేయాలని సిపిఎం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలని,ఆ కూలీ డబ్బులతోనే కూలీలు తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని వారు గుర్తు చేశారు.పని దినాలు 200 రోజులకు పెంచాలని తెలిపారు. రోజువారి వేతనం 600 రూపాయలు పెంచేలా చర్యలు తీసుకోవాలని, జాబు కార్డును మంజూరు చేయాలని, కూలీలకు సరిపడే పరికరాలను పంపిణీ చేయాలని, పరికరాల రిపేరీ ఖర్చులు కూడా జమ చేయాలని వారు తెలిపారు. తదుపరి బడనపల్లి నుండి చిగిచెర్ల రోడ్డులోకి రోడ్డును వేయించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దన్న,ఎస్ హెచ్ భాష, ఆదినారాయణ, మారుతి, హైదర్ వలీ పాల్గొన్నారు.

ప్రజాభూమి



## శ్రీశైలం మండలాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేయాలన్న డిమాండ్

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్న అంశం కీలకంగా మారింది. నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం మండలాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక, వాణిజ్య పరంగా శ్రీశైలం ప్రజలకు మార్కాపురంతో బలమైన అనుబంధం ఉందని వారు తెలిపారు.ముఖ్యంగా శ్రీశైలం నోటిఫైడ్ ఏరియా కావడం, అక్కడి ప్రజలు మార్కాపురంలో స్థిర నివాసాలు ఏర్పరచుకోవడం, రైల్వే ద్వారా యాత్రికుల చివరి గమ్యస్థానంగా మార్కాపురం ఉండటంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు.వెలుగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ నంద్యాల జిల్లాలో ఉండటం వల్ల భవిష్యత్‌లో జలవనరులపై వివాదాలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. కనుక శ్రీశైలం మండలాన్ని, హెడ్ రెగ్యులేటర్ ఉన్న కొల్లంవాగు ప్రాంతాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేస్తే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ప్రజలు భయపడుతున్నారని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు కందుల రామ్ రెడ్డి మరియు రైల్వే డి ఆర్ సి సి మెంబర్ గాయం నారాయణరెడ్డి వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## రహదారులకు ఇరువైపుల స్వచ్ఛందంగా చిల్ల చెట్లను తొలగించిన ఉపాధ్యాయులు కశెట్టి జగన్

### తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న కసిట్టి జగన్ బాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రం నుండి తుమ్మలచెరువు వెళ్లే రహదారి ముల్లకంపలతో ఇరువైపులా అల్లుకొని ఉంది. ప్రతినిత్యం ఈ దారిలో ఎంతోమంది ప్రయాణిస్తున్నారుఅంతేకాకుండా రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన తుమ్మలచెరువు గ్రామం లో గల ఈద్గా వద్ద కు మొహరం నాడు వేల సంఖ్యలో వస్తుంటారు మొహరం కూడా దగ్గరలో ఉండటం తో దారిన వెళ్లే ప్రయాణికులు భక్తులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు చెట్లను సేవా దృక్పధం లో ఎప్పుడు ముందు ఉండే కశెట్టి జగన్ చెట్లను తొలగించారు వాహనాలు దగ్గరకు వచ్చేదాకా ఎదురుగా ఏమి వచ్చేది కనబడక ఎన్నో ప్రమాదాలు జరిగాయని గ్రహించిన జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్త వంటి కశ్శెట్టి. జగన్ బాబు నాకెందుకులే అనుకోకుండా సామాజిక బాధ్యతగా తన సొంత నిధులతో జెసిబి సహాయంతో ఎనిమిది కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా ఉన్న చిల్లకంపను తొలగించడం జరిగినది. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ వంతు సహకారంతో ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని జగన్ బాబు కోరారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి జగన్ ని తర్లుపాడు మరియు తుమ్మలచెరువు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు

## సామాన్యులకు నిత్య సేవకుడు హెూంగార్డు కాశయ్య

### ప్రతినిత్యం ఆపదలో ఉన్నవారికి చేయూత నివ్వడమే నా లక్ష్యం హెూంగార్డు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం దాతల సహకారంతో హెూంగార్డు గోర్ల వెంకటరమణ కి ఆర్థిక సహాయం:-సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో మానవసేవే మాధవ సేవగా భావించి అనునిత్యం నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి నిరుపేద పేద ప్రజల చెంతకు చేరాలనే సంకల్పంతో ముందుకు సాగుతూ చేస్తున్నటువంటి అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా నేడు ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండల పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నటువంటి గోర్ల వెంకటరమణ నైట్ డ్యూటీ లో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుకోకుండా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి నడుము దగ్గర ఎముక విరగడం వలన శస్త్ర చికిత్స నిమిత్తము హాస్పిటల్లో చేర్పించి చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని కోరగా వెంటనే స్పందించి ఎం. బ్రహ్మం హెూంగార్డు వెంకటరమణ కి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన బ్రహ్మం నీ.కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే నిత్యం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో పేదరికంలో ఉన్న పేద ప్రజలకు సహాయం అందించడానికి 24/7 అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందజే యాలన్నచో 9603580633,9160665953 సంప్రదించవలసిందిగా కోరడమైనది ఈ మహెూన్న తమైన సేవా కార్యక్రమంలో కాయ కాకుల మల్లిఖార్జునరావు మరియు హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

## గోతులమయంగా మారిన మార్కాపురం రైల్వే స్టేషన్ రోడ్డు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రూరల్ రాయవరం పరిధిలోని మార్కాపురం రైల్వే స్టేషన్ వెళ్లి రహదారి గోతులమ్మయంగా మారింది నిత్యం వందలాది వాహనాలు మరియు వందల సంఖ్యలో ఆటోలు ప్రతిరోజు రైల్వే స్టేషన్ కు వెళ్తూ ఉంటాయి. గత వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు మార్కాపురం చెరువు కట్టను ట్యాంక్ బండ్ చేస్తామని శిలాఫలకం వేసి శాల పలకంగానే మారిపోయింది తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దుస్థితి రోడ్డు పరిస్థితి పై ఎన్ని మార్లు చెప్పినా ఆయన కూడా ఈ రోడ్డును ట్యాంక్ బండ్లు చేస్తామని అన్నారు కానీ సంవత్సరం కాలమైనా పనులు కాలేదు ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు మరియు ఆటో డ్రైవర్లు కోరుకుంటున్నారు

## పదవి విరమణ చేసిన పోస్ట్ మాస్టర్‌ను సన్మానించిన పలువురు

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం పరిధిలో గల మంగళకుంట గ్రామం నందు పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గుమ్మా కాశయ్య ను సోమవారం న పలువురు ఉద్యోగులు దుష్యాలువలతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మా కాశయ్య మంచికి మారుపేరుగా నిలిచారని తెలిపారు..పోస్టాస్టర్ గా ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శం అన్నారు..పోస్టాస్టర్ అనే ఉద్యోగానికే గుమ్మ కాశయ్య వన్నె తెచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో,మంగళకుంట మాజీ సర్పంచ్ నంబుళ లక్మయ్య,పిన్నిక కొండయ్య,పాస్టఫీస్ సిబ్బంది,నాతనం పల్లి గ్రామస్తులు తదితర పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తే స్వాగతిస్తాం...

### -డీసిల్టేషన్ పనులు కేటాయింపుపై విచారణ జరపాలి
### -గత మున్సిపల్ కమిషనర్ అవినీతిపై ఏసీబీ విచారణ చేపట్టాలి
### -కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే తామందరూ స్వాగతిస్తామని.... అలా కాకుండా వార్డు పర్యటనల పేరుతో వార్డుల్లో రాజకీయాలను చేయాలని చూస్తే సహించే ప్రసక్తే ఉండదని వైసీపీ కౌన్సిలర్లు పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. తొలుత భారత్ పాకిస్తాన్ యుద్ధంలో మృతి చెందిన అమరవీరులకు, పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన ఉద్యోగుల ఆత్మ శాంతికి కౌన్సిల్ నివాళులు అర్పించి, వారి ఆత్మ శాంతి కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 23 అంశాలతో కూడిన అజెండాతోపాటు మరో నాలుగు అంశాలతో కూడిన అత్యవసర అజెండాలను అధికారులు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశం ప్రారంభంధాగానే వైసిపి కౌన్సిలర్ నాగేంద్ర కుమార్ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతినెలా కౌన్సిల్ సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదని, ప్రజా సమస్యలు పాలకవర్గానికి పట్టదా అని ప్రశ్నించారు. కౌన్సిల్ అందుబాటులో ఉన్నప్పటికీ ప్రతి అంశాన్ని ర్యాటిఫికేషన్ చేయడం తగదన్నారు. గతంలో జరిగిన ర్యాటిఫికేషన్ పనులపై పలు అనుమానాలు ఉన్నాయని, గత సంవత్సరం కాలంగా మంజూరు చేసిన బిల్లులతో పాటు పురపాలక సంఘానికి వచ్చిన ఆదాయానికి సంబంధించి సమగ్ర వివరాలను కౌన్సిలర్ల కు తెలియజేయాలన్నారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రతినెలా పురపాలక సంఘానికి వచ్చిన ఆదాయం తో పాటు చెల్లింపులకు సంబంధించిన వివరాలన్నింటిని అజెండాతో పాటు కౌన్సిల్ సభ్యులకు అందజేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ వార్డు పర్యటనల పేరుతో వార్డుల్లో రాజకీయం చేయడం తగదన్నారు. పర్యటనకు వచ్చే సమయంలో వార్డు కౌన్సిలర్ కు ముందస్తు సమాచారం అందించాలని కౌన్సిలర్ అసిఫ్ పేర్కొన్నారు. వార్డుల అభివృద్ధి కోసం పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 3 లక్షలు కేటాయించడం సంతోషంగా ఉందని, అయితే ఆ నిధులతో ఏమి చేస్తున్నారు, కనీసం వార్డు కౌన్సిలర్ కు సైతం సమాచారం ఇవ్వకపోవడంపై వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ లో పనిచేస్తూ పట్టణ దాహార్తి తీరుస్తున్న కార్మికులకు ఏడు నెలల నుంచి వేతనాలు ఎందుకు మంజూరు చేయలేదన్నారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ప్రతి వార్డుకు కేటాయించిన నిధులతో వార్డ్ కౌన్సిలర్ ను సంప్రదించి అత్యవసర పనులను గుర్తించాలని సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శికి సూచించడం జరిగిందన్నారు. ఇక గొల్లపల్లి రిజర్వాయర్ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న 25 మంది కార్మికులకు మూడు రోజుల్లో వారి వేతనాలు అన్నింటిని కార్మికుల ఖాతాల్లోకి జమ చేస్తామన్నారు. నింకంపల్లి రోడ్డులో నరహరి ఆశ్రమం సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో బంకులను నిర్మాణం చేసుకొని కర్ణాటక మధ్యాహ్నం విక్రయిస్తున్నారని, అదే ప్రాంతంలో గంజాయి సైతం అమ్ముతున్నారని, దీనిపై కౌన్సిల్ తరఫున పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉందని చెబుతూ బాలకృష్ణ సినిమాలో చెప్పిన డైలాగు తరహాలోనే బాలయ్య సినిమా షూటింగ్ వైపే కాకుండా హిందూపురం ప్రాంతం వైపు సైతం చూడాలని వ్యంగ్యంగా బాలయ్యను ఉద్దేశించి వైస్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడడంపై సమావేశంలో కొద్దిసేపు అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పురపాలక సంఘ వ్యాప్తంగా రూ. 80 లక్షలతో మురుగు కాలువల శుభ్రం చేయడానికి కోసం చేపట్టిన డీసిల్టేషన్ పనుల పైన డీసెంట్ ఇచ్చినప్పటికీ పనులు ఎలా అప్పగిస్తారని వైసీపీ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. పనులు పూర్తికాకముందే బిల్లులు సైతం ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, పురపాలక సంఘంలో నాలుగు డివిజన్లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు రూ. 20 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందని, ఈ పనులు ఇంకా పూర్తి కాలేదని, దీనికి సంబంధించి ఎటువంటి బిల్లులు మంజూరు చేయలేదన్నారు. రూ.80 లక్షల పనికి సింగిల్ టెండర్ ఎలా ఆమోదిస్తారని వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై కమిషనర్ స్పందిస్తూ ఈ పనులకు సంబంధించి రికార్డులు ఎప్పుడైనా పరిశీలించడానికి కౌన్సిల్ సభ్యులు వస్తే అధికారులు చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గత కమిషనర్ సంఘం శ్రీనివాసులు విధులు నిర్వహించే సమయంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, సుమారు ఒక కోటి రూపాయలకు పైగా అవినీతి జరిగిందని కౌన్సిలర్ శివ ఆరోపించారు. పురపాలక సంఘంలో 50 వీల్ బారోస్, పుష్ కార్ట్స్ ఉంటే వీటి మరమ్మత్తుల కోసం ఎటువంటి టెండర్ లేకుండానే రూ. 10 లక్షలు ఖర్చు చేశారన్నారు. వీటిని కొనుగోలు చేసినప్పటికీ ఇంత డబ్బు కాదన్నారు. ఇలా ప్రతి పనిలోనూ గత కమిషనర్ భారీగా అవినీతికి పాల్పడడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి చెక్కులను సైతం ఇచ్చారని, దీనిపై ఏసీబీ విచారణ చేపట్టాలని ప్రతిపక్ష కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఈ విషయంలో అధికార పార్టీ కౌన్సిలర్ కొంతమంది మద్దతుగా నిలవడంతో చైర్మన్ రమేష్ కుమార్ విచారణకు అంగీకరించారు. కౌన్సిలర్ గిరీష్ కుమార్ మాట్లాడుతూ, గత కమిషనర్ అధికారం లేకున్నప్పటికీ పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులకు లేని అధికారాలను ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, వీటిని రద్దు చేయాలన్నారు. పురపాలక సంఘంలో చెత్తను తరలించే కంపాక్టర్ వాహనానికి గత కొన్ని సంవత్సరాల నుంచి ముందు అద్దం లేదని, అయితే మూడుసార్లు మరమ్మత్తు చేసినట్లు బిల్లులు పెట్టి ఆ డబ్బులను ఎవరు తిన్నారని ప్రశ్నించారు. కౌన్సిలర్లు మల్లికార్జున, శివ, ఆసిఫ్, షాజియా తదితరులు కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రూ. 40 లక్షలతో పరిగి బస్టాండులో సిసి రోడ్ల నిర్మాణాలకు బాలకృష్ణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారని, అయితే ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని, తాజాగా మరో రూ.63 లక్షల పనులు ఎలా కేటాయిస్తారని అధికారులను నిలదీశారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు నిర్ణీత గడువు లోగా పనులు చేయకపోతే చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఎందుకు తీసుకోవడం లేదన్నారు. రహమత్ పురం సర్కిల్ నుంచి ఎల్ఐసి కార్యాలయం వరకు మాత్రమే ఎల్ఈడి లైట్లు అమర్చారని, సిల్క్ కాలనీ వరకు ఎల్ఈడి లైట్లు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని షాజియా అధికారులను కోరారు. ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు సంబంధించిన ప్రశ్నలకు అధికార పార్టీ కౌన్సిలర్లు సరిగ్గా సమాధానాలు ఇవ్వకుండానే తీవ్ర వాగ్వాదాల మధ్య అజెండాలోని అంశాలను ఆమోదిస్తూ సమావేశం ముగించారు. ఈ సమావేశంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిల్ సభ్యులతో పాటు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీకి క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనం

### స్నేహపూర్వకమైన పలకరింపులతో అందరిని ఆప్యాయంగా ప్రేమతో పలకరించే మనస్సు శ్యామరాజ్

ప్రజా భూమి, బ్యూరో అనంతపురం



కర్నూలు జిల్లా డోన్ మున్సిపాలిటీలో రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ జూన్ 30 తారీఖున పదవీ విరమణ చేయుచున్న జమ్మలపాటి శ్యామరాజ్. వృత్తిని దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి అందరి మన్నలు పొంది సోమవారం పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జములపాటి శ్యామరాజ్ 16-06-1982 మొదట అపాయింట్మెంట్ అనంతపురం పురపాలక సంఘంలో రికార్డర్ అసిస్టెంట్ గా పదవి పొందారు. 1990 లో బిల్ కలెక్టర్ గా, 2002 రాయదుర్గం, తాడపత్రి లలో జూనియర్ అసిస్టెంట్ గా, 2013 లో మదనపల్లి, ధర్మవరం, గుంతకల్ ల లో సీనియర్ అసిస్టెంట్ గాను, 2025 లలో రెవిన్యూ ఆఫీసర్ గా కర్నూలు జిల్లా డోన్ పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ గా శ్యామరాజు పదవీ విరమణ చేయుచున్నారు. పదవి విరమణ చేసిన జములపాటి శ్యామరాజ్ కు ప్రజాభూమి బ్యూరో అనంతపురం డి రాజా హెూన్నూర్ (ఇంటర్ 1979-1981 క్లాస్ మీట్స్), అనంతపురం నగర పాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్ రిటైర్డ్ బుల్లె శ్రీనివాసులు, శుభాకాంక్షలు తెలపడం అయినది. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అంచలంచలగా ఎదిగి అందరిమన్నలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు రెవిన్యూ ఆఫీసర్ శ్యామ్ రాజ్ కుమారుడు జే మనోజ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, కోడలు జె ప్రియ బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బెంగళూరు, తమ్ముడు సల్మాన్ రాజ్ రిటైర్డ్ ఎల్ఐసి మేనేజర్, చెల్లెలు సంధ్యారాణి సెకండ్ గ్రేట్ టీచర్, సరితారాణి ఎంఈఓ, సుధారాణి, వియ్యంకుడు డి పి ఆర్ ఓ ఆఫీస్ పుట్టపర్తి రిటైర్డ్ సూపర్వైజర్ రామన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. డోన్ పురపాలక సంఘం చైర్ పర్సన్ ఎస్ రాజేష్, కమిషనర్ ప్రసాద్ గౌడ్, డోన్ పురపాలక సంఘం సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పీవీఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.. పీవీఎన్ మాధవ్ ఓ నిబద్ధత కలిగిన నాయ కుడు అన్నారు.. వారి తండ్రిగారు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం గల నేత అని.. తన తండ్రి వారసత్వంగా వచ్చిన విలువలను మాధవ్ కూడా కొనసాగిస్తున్నారని అన్నారు.. పార్టీ పట్ల మాధవ్ కున్న అంకితభావం వారి నాయకత్వంలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. శాసన మండలిలో బీజేపీ వాయిస్‌గా ఎంతో ప్రభావవంతంగా వ్యవహరిం చారని తెలిపారు, నేషనల్ మీడియాలో బీజేపీ విధానాలను విశ్లేషణాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతుండడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం అన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో సాగుతోందని.. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీకి. విజన్ కలిగిన మాధవ్ తోడవ్వడం మంచి పరిణామమని అన్నారు. మాధవ్ నాయకత్వంలో ఏపీలో బీజేపీ పటిష్ట స్థితికి చేరుకుంటుందని డాక్టర్ ఏలూరి ఆశాభావం వ్యక్తంచేశారు.. అలాగే తాజా మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి గారు కూడా పార్టీని సమర్ధవంతంగా నడిపించారని కొనియాడారు.. వారి నాయకత్వంలో బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తుచేసారు. అంతకుముందు అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు

## ఉత్తమ సేవలు అందిస్తే అందరి మన్ననలు :అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగి ఉత్తమ సేవలు అందిస్తే అందరి మన్ననలు పొందుతారని అదనపు జిల్లా జడ్జి కంపల్లి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక మెజిస్ట్రేట్ రమణయ్య లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పద్మనాభం పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మానంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి పదవీ విరమణ కచ్చితంగా ఉంటుందన్నారు. అయితే ఆ ఉద్యోగి జీవితంలో ఎంతవరకు సేవలు అందించారు అన్నదే ముఖ్యమన్నారు. అలాంటి కోవలో పద్మనాభం కచ్చితంగా ఉంటారని తెలిపారు. పద్మనాభం తన ఉద్యోగ జీవితంలో అందరికీ తన సేవలను అందించి ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం వివిధ న్యాయస్థానాల ఉద్యోగులు, న్యాయవాదులు పద్మనాభం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా న్యాయస్థానాల పర్యవేక్షకులు, ఉద్యోగులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641,
Cell :9110780469/ 9502116677